VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

4 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం. 203 A

విశాలాంధ్ర

సంపుటి 12 | విజయవాడ • 4 మార్చి 1963 • సోమవారం | సంచిక 324

'విశాలాంధ్ర' పత్రిక
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం ...	28 00 ...	30 00
ఆరు మాసాలు ...	14.00 ...	15 00
మూడు మాసాలు ...	7.00 ...	7.75
ఒక మాసం ...	2.40 ...	2.60

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ

వెన్ను విరిగే అధిక పన్నుల భారంవల్ల విషపరిణామాలు తప్పవు

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెట్‌పై ప్రసంగిస్తూ శ్రీ కోడుగంటి గోవిందరావు హెచ్చరిక

మూడు ప్రణాళికలలోనూ విశాఖ జిల్లాకు అన్యాయం జరిగిందని ప్రకటన

హైదరాబాద్, మార్చి 3

ఒక వైపు కేంద్ర ప్రభుత్వం కిరసనాయిల్, కాఫీ, టీ, సిగరెట్లు మొదలైన సామాన్య ప్రజల నిత్య వాడకపు వస్తువులన్నింటిపై చిత్తం వచ్చినట్లు పన్నులు మోపి, ప్రజల జీవన పరిస్థితులను తారుమారు చేస్తుంటే, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం పది కోట్లవరకు అదనపు పన్నులు విధించ పూనుకొన్నదని, అందువల్ల విషపరిణామాలేర్పడ్డం తప్పదని ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నేడు బడ్జెట్ ప్రతిపాదనలపై ప్రసంగిస్తూ, కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కోడుగంటి గోవిందరావు హెచ్చరిక చేశారు.

విశాఖజిల్లాకు సంబంధించినంతమట్టుకు మూడు పంచవర్ష ప్రణాళికలలోనూ కనీసం ఒక్క ప్రాజెక్టు అయినా మంజూరు చేయబడలేదు అందుచేత ఈ జిల్లాకు కనీసం ఒక కోటి రూపాయలైనా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఆయన ఇలా ప్రసంగించారు:

"ఈ బడ్జెట్టును తయారుచేయటంలో ఒక సూత్రమంటూలేదు. ఇక సోషలిస్టు సూత్రాల వాపన అంతకంటే కాస్త. కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి ప్రతిపాదించిన బడ్జెట్ ప్రతిపాదనలు జనాన్ని కుంగ దీసేటట్లున్నాయి. కిరసనాయిల్, పటులు, టీ, కాఫీ, సిగరెట్లు మొదలైన ప్రతీవాడక వస్తువులూద విచక్షణారాహిత్యంగా పన్నులు విధించబడ్డాయి. చిత్తం వచ్చినట్లు పెదవాళ్ళ మీద, ఇష్టం వచ్చినట్లు పన్నులభారం మోపి జీవన పరిస్థితులు తారుమారు చేస్తున్నాయి. ఇవన్నీ కూడా విపరీతమైన ఫలితాలకు దారి తీయటం ఖాయం.

మన రాష్ట్ర ఆర్థికమంత్రి 10 కోట్ల రూపాయలు అదనంగా సేకరించాలని చూస్తున్నారు. అందుచేత ఆయన కేంద్ర ఆర్థికమంత్రి విధించిన పన్నులభారం విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఆర్థిక ఒనరులు సేకరించడానికి ప్రయత్నించాలి. కేంద్రం విధించిన పన్నుల భారాన్ని ప్రతిరాష్ట్రంలోనూ సామాన్య

ప్రజలే భరించవలసియున్న విషయం గుర్తించాలి.

ఈ అదనపు పన్నులభారంతో వెన్ను విరిగిపోగా, దానికితోడు నిత్యజీవితావసరవస్తువుల ధరలు చుక్కలంటు

(మిగతా 4 వ పేజీలో)

టి.టి. కృష్ణమాచారి అమెరికా - బ్రిటన్‌ల సందర్శన

న్యూఢిల్లీ, మార్చి 3

భారతరక్షణ ఆర్థిక వ్యవహారాలసహాయమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి త్వరలో అమెరికా, బ్రిటన్ దేశాలను సందర్శిస్తారని, విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు శేడిక్కడ తెల్లడించారు.

ఇటీవల అమెరికానుండి అవరెల్ హరిమన్, బ్రిటన్‌నుండి కామన్వెల్త్ వ్యవహారాలమంత్రి డంకన్ శాండీస్‌లు మన దేశంలో పర్యటించినందున లాంఛనంగా ఆదేశాలలో శ్రీ కృష్ణమాచారి పర్యటన పుగ్గేకింపబడిందనీ, అయితే వివరమైన కార్యక్రమమింకా రూపొందలేదనీ ఆ ప్రతినిధి తెలిపాడు.

క్యూబాలో విప్లవ ప్రతీఘాతశక్తుల నిర్మూలన

హవానా, మార్చి 3

విప్లవ ప్రతీఘాతశక్తులను సర్వనాశనం చేశామని క్యూబా ప్రభుత్వం నేడు తెలియజేసింది.

పెంట్రాస్‌లాస్‌విల్లాస్ రాష్ట్రంలో ప్రజలను అత్యంత బాధలకు గురిచేసి ఈ ముఠాను గాలించి నిర్మూలించామని అధికార వర్గాల వారు తెలియజేశారు.

ఈ ముఠాకు అమెరికా గూఢచారి సంస్థకు చెందిన ముఖ్యులు నాయకత్వం వహించారని ఆ ప్రకటనలో ఉంది.

హరిజనులకు ఉచితంగా యిండ్లస్థలాలు

ఏలూరుమున్సిపాలిటీ మంజూరు

ఏలూరు, మార్చి 3

ఏలూరుపట్టణంలో శనివారపుపేట మార్గంలోనున్న రైలెల్ క్రాసింగ్ వద్దకు ఒకకోడ్డును స్వంతఖర్చులో నిర్మించగలమనీ, ఓవర్ బ్రిడ్జినిర్మాణం ఈసంవత్సరంలోపే జరిగే విధంగా జరిపించేటందుకు కృషిచేయాలనిరాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఏలూరు పురపాలక సంఘం ఫిబ్రవరి చివరివారంలో ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఇటీవల అగ్నికి ఆహుతయిన హరిజనవాడలోని పేదలకు యిండ్లు నిర్మించుకునేటందుకు మున్సిపాలిటీవారు 2,500 జనరపుగజాల స్థలాన్ని పుచితంగా యివ్వడానికి గూడా నిర్ణయించారు.

మాస్కో - ఢిల్లీలమధ్య 6½ గం॥లో ప్రయాణం

170 మంది ప్రయాణం చేయగలిగిన రష్యన్ విమానం

న్యూఢిల్లీ, మార్చి 3

సోవియట్ యూనియన్‌లో పుష్కిన్ విమానాశ్రయాల్లో పెద్దదైన "టి. యు 114" మార్చి 6 వ తేదీ నుండి ఢిల్లీ, మాస్కోల మధ్య ప్రయాణాలకు ప్రవేశపెట్టారు.

ఈ విమానంలో 170 మంది కూర్చోడానికి అవకాశం వుంటుంది.

ఇంతకుముందు ఈ మార్గంలో "ఇల్యూషన్ - 18" మోడల్ విమానాలు తిరుగుచూవుండేవి.

ఢిల్లీ నుండి మాస్కోకు ఈ విమానంలో ఆరున్నర గంటల్లో ప్రయాణం చేయవచ్చు. ఢిల్లీ - మాస్కోల మధ్య 5000 కిలోమీటర్లు వుంది.

ఇంతకుముందు ఈ మార్గంలో తిరిగిన ఇల్యూషిన్ 18 విమానంలో 89 మంది కూర్చోడానికి మాత్రమే వీలుంది. మాస్కోనుండి ఢిల్లీకి రావడానికి 11 గంటలు పట్టేది. అయితే మధ్యకాలంలో తాష్కెంట్‌లో కొందు గంటలపాటు విమానం ఆగేది.

"ఏరోఫ్లాట్" మాస్కో ప్రాంతీయ మేనేజరు మిహైలోవ్ శేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ టి. యు - 114 విమానం ప్రపంచంలో కెల్లా పెద్ద విమానమనీ, ప్రయాణీకులకు తగు సౌకర్యాలు, క్షేమం వుండాలనే ప్రత్యేక శ్రద్ధతో ఈ విమానం తయారు చేయబడిందనీ వివరించారు.

ప్రణాళికను అమలుపరచటంలో రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత

శాసనసభలో శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 3

రాష్ట్ర ప్రణాళికా రచన చాలా లోపభూయిష్టంగా వుందనీ, దాన్ని అమలు పర్చడంకూడాచాలా మందంగా వుంటున్నదనీ, కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు రాష్ట్ర శాసనసభలో నాల్గవ రోజు బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొంటూ ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు.

మన రాష్ట్రంలోని ముప్పై - ముప్పై అయిదు లక్షలు రూపాయలు ఖర్చయ్యే చిన్ననీటిపారుదల పథకాలకు వైరం, కేంద్రం నుండి ప్రణాళికా సంఘం నుండి సాంకేతిక అనుమతి పొందలేకపోవడం రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతగా ఆయన పేర్కొన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"ఆరేళ్ళ పథకాల అమలు సంవత్సరాల తరబడి జరుగుతూనేవుంది. సాలీనా ఖర్చులూ చేస్తూనే వున్నారు. కాని ఫలితాలు మాత్రం రెండో మూడో మూలూ మూలూరూ వున్నాయి.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు పని 1955-56 లో ప్రారంభించారు. దీన్ని వంత త్వరగా పని పూర్తి చేస్తామని అధికారులు నమ్మబల్కుతున్నారు కాని నిధులు మాత్రంలేవు. 1962 నాటికల్లా యీప్రాజెక్టునుండి నీరు వదుల్తారన్నారు. ఇప్పుడు 1964 కు వాయిదా వేశారు. ఈ పని యిప్పటికీ పూర్తవుతుందో బడ్జెట్ పుస్తకాన్నంలో చూచిందబడలేదు.

కరువుధార ప్రాజెక్టు పని గురించి కర్నూలులో పుండగా నిర్ణయం తీసుకున్నారు హైదరాబాదుకు వచ్చి యింతకాలం గడిచినా పనిమాత్రం ప్రారంభంకాలేదు."

శ్రీకాకుళంజిల్లాలో నారాయణపురం ఆనకట్ట, పైడిగం ప్రాజెక్టు, తరాబాదు రిజర్వాయరు, తీర్థ ప్రాజెక్టు మొదలయిన చిన్న చిన్న నీటి ఏనరుల ప్రణాళికా అమలు విషయంలో జరుగుతున్న జాప్యాన్ని ఆయన ఖండించారు.

రాష్ట్రాలమధ్య నీటి పంపిణీ తగాదాలేవి పోలంపాడు ప్రాజెక్టుకు పట్టినగతి అందరికిగలదేనన్నారు శ్రీ వెంకటేశ్వర్లు.

ప్రణాళికా ఫలితాల గురించి మంత్రి చెప్పిన విషయాలను వుదహరించి, ఒక్కొక్క ప్రణాళిక వాస్తవంగా యెంతఫలితం సాధించిందో వివరించకుండా మంత్రి చాటుకోసినందుకు ఆయన తీవ్రంగా ఆభ్యంతరాన్ని తెలుపుతూ కొన్ని వుదాహరణలు చూపాయి.

తుంగభద్ర ఎగువ కాలువ ఆయకట్టు కింద 1961-62 సంవత్సరంలో 1,80,000 ఎకరాలు సాగవుతుందని అంచనా వేయగా 1962 లో కేవలం 88,937 ఎకరాలకు నీరు అందించగలిగారు.

కృష్ణానదిపై రాజేంద్ర కె.సి. కెనాల్ ఆయకట్టు విషయంలోనూ, మూసీనది ప్రాజెక్టు విషయంలోనూ, మరి అనేక నీటిపారుదల పథకాల విషయంలోనూ యిదే జరిగింది.

కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలు ప్రస్తావించి ఆయన సాధారణ ప్రజల కొనుగోలు నిత్యజీవితావసరవస్తువులపై పన్నులు వేస్తున్నారని విమర్శించారు. ధనికవర్గాలపై పెంచతలపెట్టనకొద్దిపాటి భారాన్నీ వారు గట్టిగా ప్రతిఘటిస్తున్నారన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి పేదప్రజలూ కార్మికులూ యిటీవలి కాలంలో ప్రదర్శించిన అసమాన త్యాగనిరతిని ప్రశంసిస్తూనే కార్మికులు యిచ్చిన పన్నుల భారాన్ని ప్రసాదించారన్నారు.

మద్రాసు, మైసూరు, పంజాబ్

(మిగతా 4 వ పేజీలో)

కూచ్ బీహార్ గ్రామాలపై పాక్ దుండగుల దాడులు

ఒక భారతీయుని మరణం

కలకత్తా, మార్చి 2

కూచ్ బీహార్‌లోని హల్దీబాగ్ పోలీసు స్టేషన్ ప్రాంత గ్రామంనుండి పాకిస్తాన్ దుండగులు కొందరు నిన్న రాత్రి ఒక భారతీయుడ్ని పొడిచి చంపి పోయి, కొట్టరంపివేసినట్లు యిక్కడకు సమాచారం చేరింది.

కాశ్మీర్ ఎవరిదనే సమస్యతో చైనాకు నిమిత్తంలేదట

చైనా విదేశాంగమంత్రి ప్రకటన; అయూబ్ పాకిస్తాన్ స్వాతంత్ర్య రక్షకుడని పొగడ్త

హాంకాంగ్, మార్చి 3

పాకిస్తాన్‌తో సరిహద్దు ఒప్పందం కుదిరిన దృష్ట్యా ప్రత్యేకంగా కాశ్మీర్ పరిస్థితి తిరిగినట్టుగా చైనా ఆలోచించగలదనీ చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్-యీ పేర్కొన్నారు.

"కాశ్మీరు ఎవరిది అనేది ఇంకా నిర్ణయం కాలేదు." అని ఆయన అన్నారు.

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో గౌరవార్థం చేసిన విందులో చెన్-యీ ప్రసంగించారు.

కాశ్మీరు సమస్యమీద భారత-పాకిస్తాన్‌ల మధ్య ఉన్న వివాదంలోకి ఎప్పుడు చైనా తలదూర్చలేదు" అని చెన్-యీఅన్నట్టు సదరు వార్తా సంస్థ తెలియజేసింది.

"చైనా - పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం, చైనా-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాన శాంతి ఏర్పడటానికి, చైనా-పాకిస్తాన్ స్నేహం మరింత బలపడటానికి, ఆసియా-ఆఫ్రికా దేశాల సంఘీభావానికేగాక, భారత-పాకిస్తాన్ దేశాల మధ్య ఉన్న వివాదాలు పరిష్కరించడానికి కూడా అది ఎంతో సహాయం చేస్తుంది" అని చెన్-యీ అన్నారు.

భారత - పాకిస్తాన్ దేశాలమధ్య కాశ్మీరు సమస్య శాంతియుతంగా పరిష్కారం కాగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

"చైనా - పాకిస్తాన్ దేశాల స్నేహ సంబంధాలలో ఈ సరిహద్దు ఒడంబడిక ఒక మైలురాయి"అని చెన్-యీ పేర్కొన్నారు.

"వివిధ సాంఘిక వ్యవస్థలుగల దేశాల మధ్య స్నేహపూర్వకంగా సమస్యలను పరిష్కరించుకోవగలగటానికి ఇదొక ఉదాహరణ."

"బయటినుండి ఎంత ఒత్తిడి వచ్చినప్పటికీ అయూబ్‌ఖాన్ పాకిస్తాన్ అధ్యక్షుడు అయినప్పటినుండి పాకిస్తాన్ ప్రభుత్వం విదేశాలలో చైనా సభ్యత్వానికి అనుకూలంగా ఓటు చేస్తూంది"

"ఇప్పుడు చైనాతో ఆ ప్రభుత్వం సరిహద్దు ఒడంబడికను కుదుర్చుకొంది" అని చెన్-యీ పాకిస్తాన్ ప్రభుత్వాన్ని అయూబ్‌ఖాన్‌ని శ్లాఘించారు.

జాతీయ స్వాతంత్ర్య పరిరక్షణకు చైనా-పాకిస్తాన్ స్నేహానికి పాకిస్తాన్ ప్రభుత్వ విధానం అనుగుణంగా ఉంది.

"ఈ విధానాన్ని మేముహర్షిస్తున్నాం"అని చెన్-యీ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

"ఉభయపార్టీలకు చిత్తశుద్ధి ఉన్నట్లయితే చరిత్ర వదలిన అపరిష్కృత సమస్యలను ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా దేశాల మధ్యనున్న సరిహద్దు సమస్యలు ప్రత్యక్ష సంప్రతింపుల ద్వారా న్యాయంగా, సహేతుకంగా పరిష్కరించవచ్చు" అని చెన్-యీ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

బొగ్గుధర హెచ్చింపు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 3

సాధారణ బొగ్గు ధరను టన్నుకు 80 నయా పైసల చొప్పున, గట్టిం మెతకరకాల బొగ్గుధరను రు. 1.07 న. పైసల చొప్పున మార్చి ఒకటవ తేదీ నుండి హెచ్చింపుమని గనుల, యింధనాల మంత్రిత్వశాఖ నేడిక్కడ ఒక ప్రకటన చేసింది.

కేంద్రం నియమించిన గని పనివారల వేతనాల సంఘం సిఫారసుల అమలు సందర్భంగా జరిగే వ్యయాన్ని పూడ్చడానికోసం యీ నిర్ణయం జరిగినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గనుల వేతనాల సంఘం కార్మికులకు తాత్కాలికంగా యీపరిశ్రమలో దినసరి వేతనం పొందేవారికి 37 నయాపైసల చొప్పున, పెనవేతనాలు పొందేవారికి రు 9-75 ల చొప్పున హెచ్చింపు సిఫార్సు చేశారు.

అచ్చుతప్పువలన వచ్చిన నష్టం!

హైదరాబాద్, మార్చి 3

పశ్చిమ గోదావరి జిల్లాలో లోక్‌లైజేషన్ స్కీము ప్రకారం 'ఎ' తరగతి భూములకు మార్చి 15 వ తేదీవరకు ప్రతి సంవత్సరం నీరు పొందడానికి వీలుంది. ఈ విషయం ప్రభుత్వ గెజెట్‌లో ప్రకటించారు కూడా. కాని గ్రామోద్యోగులు ఈ తరగతి భూములకు నీరు యివ్వడంలేదు. ఈ విషయాన్ని మంత్రి కూడా ఒప్పుకున్నారు. దీనికి ఉత్తర్వులో పొరపాటు అచ్చుతప్పు కారణమనికూడా మంత్రిఅంగీకరించారు. అయితేనేమి? అచ్చుతప్పు అసలు తప్పుగానే అమలు జరిగిపోతోంది. అందులో మార్పులేదు. భూములకు నీరు లేదు. ఆపంట నియోజకవర్గ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పడాల రామమనోహరరావు నిన్న శాసనసభలో ఈవిషయాన్ని ప్రభుత్వదృష్టికి తెచ్చారు. (వి.వి.)

వేతనసంఘ నిర్ణయాల అమలుకైసత్యాగ్రహం

ఉయ్యూరు చక్కెర ఫ్యాక్టరీ కార్మికుల నిర్ణయం

ఉయ్యూరు, మార్చి 1

వేతన నిర్ణయాలు వచ్చి మూడేళ్ళయినా వానిని అమలు జరపకుండా, ఆటంకాలు తెస్తున్న యజమానుల, ప్రభుత్వోద్యోగుల చర్యలను నిరసిస్తూ, ఈ విషయంలో వెంటనే పరిష్కారం జరగకపోతే సత్యాగ్రహంవంటి ప్రత్యక్ష చర్యలకు దిగవలసి వస్తుందని నిన్న ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీ కార్మికసంఘ సర్వసభ్య సమావేశం తీర్మానించింది.

నిన్న సాయంకాలం ఇక్కడ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం జరిగింది. శ్రీ కడియాల గోపేశ్వరరావు (యూనియన్ అధ్యక్షులు) సభకు అధ్యక్షత వహించారు. సమావేశంలో 400 మంది సభ్యులు పాల్గొన్నారు.

ఫ్యాక్టరీ ఆక్టుప్రకారం పనివారికి బట్టలు, చెప్పులు మొదలయినవి ఇవ్వాలనీ, భోజనశాలకూ, విశ్రాంతికీ షెడ్లు నిర్మించాలనీ, వైద్య సౌకర్యం, శిక్షణ పని, సెలవులు నిర్ణయించాలనీ సభలో తీర్మానించారు.

లాభాలు అధికంగా వస్తున్నా, పని వారికిస్తున్న బోనస్ తగ్గించినందుకు అసమ్మతి తెలుపుతూ 1960 నుంచీ భారీయం పనివారికి ఆరు నెలలు మూలవేతనమూ, పీజక్ పనివారికి 8 నెలల జీతమూ ఇవ్వాలని కోరారు. ఈ సమస్యపై ఏడాదినుంచి ప్రభుత్వానికీ, యజమానులకూ పదే పదే తెలిసినా లాభం లేకపోయిందన్నారు.

ముఠాలవారికి పర్మినెంటు కార్డులు పెట్టాలనీ, గ్రాట్యుయిటీ, ప్రావిడెంట్ ఫండ్ స్కీములు అమలుజరపాలనీ కోరారు.

1957 మే 16 వ తారీఖున యజమానులూ, యూనియనూ చేసుకొన్న ఒప్పందాన్ని యజమానులు అమలు జరపాలని కోరారు.

మూడు సంవత్సరాల క్రితమే వేతన సంఘం తన నిర్ణయాలనిచ్చినా దానినింతవరకు అమలు జరపక, యూనియన్ ప్రయత్నాలను నిర్లక్ష్యం చేస్తున్న యజమానుల, ప్రభుత్వోద్యోగుల ఎత్తులను సభ ఖండించింది. 10 రోజులలో సమస్య పరిష్కారం కావాలనీ, లేదో ప్రత్యక్ష చర్యకు దిగవలసిన పరిస్థితులు కల్పిస్తున్న యజమానుల, అధికారుల ద్వంద్వవైఖరిని నిరసించారు.

పంచదార ధరలు ఇలాగే పెరుగుతూ వుంటే... కంట్రోలు తప్పదని శ్రీ పాటిల్ హెచ్చరిక

బొంబాయి, మార్చి 3

పంచదార ధరలు యిప్పటిలాగే పెరగడం కొనసాగితే ప్రభుత్వం తప్పనిసరిగా తిరిగి కంట్రోలు విధానాన్ని ప్రవేశపెట్టవలసివస్తుందని పండ్రదార వర్తకులకు ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ హెచ్చరిక చేశారు.

విశాల బొంబాయి సలహాసంఘ ధరల అబ్జర్వేషన్ కమిటీ సమావేశంలో శ్రీ పాటిల్ ప్రసంగిస్తూ పంచదారధరలు ఇలా అడ్డుపనిగా పెరగడం దూకి ప్రభుత్వం బాధపడుతున్న దన్నారు.

ప్రస్తుత పరిస్థితికి మహారాష్ట్రంలోని సహకార పంచదార ఫ్యాక్టరీలను కూడా నిందించవలసిందేనని శ్రీ పాటిల్ అన్నారు. వాటి వ్యవహారాలను గురించి ప్రభుత్వం చూచవలసిన సమయమూస్తున్నదన్నారు.

కంట్రోళ్ళకు వ్యక్తిగతంగా తాను వ్యతిరేకమేనని, కాని వ్యాపారస్తులు పరిధి వ్యవహరించకపోతే తప్పక కల్పించుకోవడంకంటే ప్రభుత్వానికి వేరే మార్గమేమీ లేదన్నారు.

డివెన్యూల విడుదలకై విజయవాడలో ప్రదర్శన

మార్చి 10 వ తేదీ జరపాలని పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ పిలుపు

విజయవాడ, మార్చి 3

ప్రభుత్వం నిర్బంధించిన కమ్యూనిస్టు కార్మిక నాయకుల విడుదలను డిమాండు చేస్తూ విజయవాడలో మార్చి 10 వ తేదీన ప్రదర్శన, బహిరంగ సభలకు పిలుపునిస్తూ నిన్న జరిగిన విజయవాడ పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ తీర్మానించింది.

విజయవాడ పట్టణ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో నిన్న సాయంకాలం రాష్ట్ర ప్రెస్ వర్కర్స్ యూనియన్ ఆఫీసులో సమావేశమయింది కౌన్సిలు ఉపాధ్యక్షులు శ్రీ ఏ సోలు సభకు అధ్యక్షత వహించారు.

మాజీ రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్, వ్యవసాయ కార్మిక నాయకుడు శ్రీ కాళేపాలు మృతికి సభ సంతాపం తెలిపింది.

ప్రభుత్వం నిర్బంధించిన కమ్యూనిస్టు కార్మిక నాయకుల విడుదలకు డిమాండు చేస్తూ వివిధ రాజకీయ పక్షాలకు చెందిన కార్మికుల సంతకాలు సేకరించ నిర్ణయించారు.

వేర్వేరు యూనియన్ల అధ్యక్ష కార్యదర్శులు నాయకుల విడుదల కోరుతూ రాష్ట్రముఖ్యమంత్రికి మార్చి 6-7 తేదీలలో టెలిగ్రాములు పంప నిర్ణయించారు. మార్చి 10 వ తేదీన నగరంలో ఊరేగింపు బహిరంగసభ జరపాలనీ, దానికి పేలాది కార్మికులను సమీకరించాలనీ వివిధ సంఘాలను కోరుతూ తీర్మానించారు.

ప్రభుత్వం కొత్తగా వేస్తున్న పన్నులు ప్రజాసామాన్యానికి జీవితం దుర్భరం చేస్తున్నాయని నిరసిస్తూ తీర్మానించారు.

(వి. వి.)

భారతీయ నౌకా కంపెనీల్లో విదేశీ పెట్టుబడులను పెంచే ఆలోచన: లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 2

భారత్ నౌకా కంపెనీలలో విదేశీ పెట్టుబడులను హెచ్చించే కొన్ని ప్రతిపాదనలను ప్రభుత్వంపరిశీలించుతున్నదని నేడు లోక్‌సభలో నౌకా శాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ తెలియజేశారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ కె గోపాలన్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ విదేశీయులకు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం యిచ్చిన పక్షంలో హెచ్చుమొత్తుల పరకులను రవాణాచేసే నౌకలను తయారు చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు.

విదేశీ పెట్టుబడిని 26 శాతంనుండి 40 శాతంవరకూ పెంచడానికి అవకాశం యివ్వాలని జాతీయ షిప్పింగ్ బోర్డుకూడా సిఫార్సుచేసిందని మంత్రి చెప్పారు.

జాతీయనౌకల యజమానుల సంఘం వారు విదేశీ పెట్టుబడుల పెరుగుదలను వ్యతిరేకించలేదా అని ప్రశ్నించగా, ఒకవర్గానికి ఇష్టంలేనిమాట నిజమేనని, కాని విదేశీ పెట్టుబడుల శాతం పెరగాలనేదానికి హెచ్చుమంది అనుకూలమే అని చెప్పారు.

'రాజేన్ బాబు మృతితో గాంధీ యుగం సమాప్తమవుతోంది'

ఢిల్లీ అఖిల పక్ష సభలో మాజీ రాష్ట్రపతికి జోహార్లర్పిస్తూ ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, మార్చి 3

ఈ కేళ సాయంత్రం ఇక్కడ కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు, జనసంఘం పార్టీల సంయుక్త ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో మాజీ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌కు పలువురు ప్రముఖులు జోహార్లర్పించారు.

సభకు ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ అధ్యక్షత వహించారు.

ప్రధాని నెహ్రూ, శ్రీ గంగాశరణ్ సిన్హా, సేఠ్ గోవిందదాస్, డాక్టర్ రఘువీర్, శ్రీ అహ్మద్ మిర్షాక్, శ్రీ

(మిగతా 2వ పేజీలో)

విశాలాంధ్ర

పాక్ - చైనా ఒప్పందం

భారత ప్రభుత్వం పదేపదే అనేకసార్లు, నిరసనలు తెలియజేస్తున్నా పరకు చేయకుండా పాకిస్తాన్ - చైనాలు అక్రమిత కాశ్మీరుకూ - వింకియాంగుకూ మధ్య పరిహద్దు ఒప్పందం కుదుర్చుకోవడం తీవ్రంగా ఖండించదగినది.

ఒకవైపక్క కాశ్మీరు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవడంకోసం భారత - పాకిస్తాన్ల మధ్య ఇంకా సంప్రతింపులు సాగుతూనే వున్నాయి. ఇంకోవైపక్క భారత - చైనాల మధ్య సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి కొలంబో రాజ్యాల ప్రయత్నం కొనసాగుతూనే వున్నది. ఐనా, పాక్ - చైనాలు రెండూ అట్టి ఒప్పందం చేసుకోవడం కేవలం దురుద్దేశపూర్వకమనడంలో సందేహంలేదు.

భారత - చైనాల మధ్య సరిహద్దుల వివాదం రగుల్కొంటూ వున్న సమయంలో, 1962 మార్చి నుంచి, ఈ ఒప్పందంకోసం పాకిస్తాన్ కాపట్రయ పడటం అందుకొక నిదర్శనం కాగా దినపత్రిక చివరి వార్తలలో భారత - పాక్ వివాద పరిష్కారానికి సరిగ్గా తొలిచర్యలు ప్రారంభమయ్యే ముహూర్తం చూది పాకిస్తాన్‌తో సంయుక్తప్రకటన చేయడానికి చైనా తొందరపడటం మరొక నిదర్శనం. మొత్తం మీద ఉభయత్రా దురుద్దేశ మున్నదనేది స్పష్టం.

ఈ ఒప్పందంలో పాకిస్తాన్ - చైనాలు షరపరం ఎంత యిచ్చి పుచ్చుకున్నాయనేది అప్రస్తుతం.

తాము అక్రమంగా ఆక్రమించిన ప్రాంతాన్నిగురించి, శాంతియుత పరిష్కారంకోసం భారత దేశంతో సంప్రతింపులు జరుగుతున్న ప్రాంతాన్నిగురించి పాకిస్తాన్ఒప్పందం చేసుకోవడం ఒక తప్పు కాగా, ఆజాద్‌కాశ్మీర్ భూభాగం దురాక్రమణ కింద ఉన్న ప్రాంతమని తెలిసికూడా చైనా ఒప్పందానికి తలబడడం ఇంకొక తప్పు.

భారతదేశం జరిపే సంప్రతింపులకూ, ఈ ఒడంబడికకూ సంబంధంలేదనీ, దానికదే - దీని కిదేఅని పాక్ విదేశాంగమంత్రి కుట్టో ప్రకటించవచ్చుగాక!

"కాశ్మీర్ సార్వభౌమాధికారం ఇంకా అనిర్ణీతమేనని, కాశ్మీరుపై "భారత పాకిస్తాన్లమధ్య గల వివాదంలోకి చైనా దిగడంలేదనీ" చైనా విదేశాంగమంత్రి చెన్-యీ చెప్పవచ్చుగాక!

తన దురాక్రమణలోని వివాదగ్రస్త ప్రాంతంపై సార్వభౌమాధికారం ఆపాదించుకొని ఒడంబడిక చేసుకోవడం భారత - పాకిస్తాన్ల సంప్రతింపులకు విఘాతం కలిగిస్తుందనిపాకిస్తాన్‌కితెలియదా?

పాకిస్తాన్‌కి సార్వభౌమాధికారం లేని వివాదగ్రస్త ప్రాంతాన్నిగురించి తాను చేసుకుంటున్న ఒప్పందం భారత - చైనాలమధ్య శాంతియుత సంప్రతింపులకోసం కొలంబో రాజ్యాలు చేసే కృషికి భంగం కలిగిస్తుందని చైనాకు తెలియదా?

సార్వభౌమాధికారాన్ని గురించి అంతిమ నిర్ణయం జరిగిననాడు మళ్ళీ కొత్త ఒప్పందం ఎలాగూ తప్పదనుకున్నప్పుడు, తాత్కాలికమూ,అక్రమమూఅయిన ఈఒడంబడికకు అప్పుడెందుకు తొందరపడవలసివచ్చిందో, అది అటో ఇటో తేలిదాకా ఆగితే కొంప ముంచుకుపోయేప్రమాదమేమిటోపాక్-చైనాలు ప్రపంచానికి జవాబు చెప్పుకోవాలి

ఏమి జవాబు చెప్పుకున్నా అటు భారత - చైనా సరిహద్దు వివాదంగాని, ఇటు భారత - పాక్ వివాదంగాని సమరసంగా శాంతియుతంగా పరిష్కారమవడానికి ఈ ఉభయదేశాల చర్యా హానికరమనిమాత్రంచెప్పకతప్పదు.

దీన్ని మళ్ళీపెట్టి, తానుచేసుకున్న ఒప్పందం "ఆసియా - ఆఫ్రికా దేశాల సంఘీభావానికీ, భారత పాక్ వివాద పరిష్కారానికీ ఎంతో సహాయం చేస్తుంద"ని గొప్పలు చెప్పుకోవడం - నిజంగా చైనాకే చెలింది.

బేషరతుగా కమ్యూనిస్టు నాయకుల్ని విడుదలచేయాలి

వివిధ కమ్యూనిస్టు కమిటీల డిమాండ్

కోదాడు, డిసెంబరు 28

కమ్యూనిస్టు పార్టీ నాయకులందరినీ నిర్బంధం నుండి బేషరతుగా వెంటనే విడుదల చేయాలని కోరుతూ నల్లగొండజిల్లా కోదాడు బ్రాంచ్ కమ్యూనిస్టుకమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

అందులో ఇలా ఉంది:

"దేశంలో అపారమైన పలుకుబడి కలిగిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు, పార్లమెంటు సభ్యులు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రముఖపాత్రనిర్వహించగలిగిన ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్య, శ్రీ పాగి రెడ్డిలాంటి అనేకమంది నాయకులను ఈ జాతీయోద్యమ సమయంలో నిర్బంధించడం విచారకరం. ఈ కర్య జాతీయ సమైక్యతకు దోహదం చేయకపోగా, ప్రజల దృష్టిని మరల్చడానికే కొత్తగా ఏర్పడిన కమ్యూనిస్టుపార్టీ ప్రధానమైన రాజకీయపార్టీ, పన్నెండుమంది కార్యవర్గసభ్యులలో 9 మంది కమ్యూనిస్టుపార్టీవారే, జిల్లాలో ప్రజాదరణ పొందిన కమ్యూనిస్టు నాయకులు శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావు, శ్రీ కొల్లాపురయ్యగారలను ప్రభుత్వం అరెస్టు చేసి కైదులోవుంచింది. ఇది ప్రజాస్వామ్య వ్యతిరేక కర్యతప్పితే మరేమీ కాదు. వెంటనే కమ్యూనిస్టు నాయకులందరినీ బేషరతుగా విడుదల చేయాలి".

ఒంగోలు కమ్యూనిస్టు కమిటీ అభ్యర్థన

దేశరక్షణ కృషికి ఎక్కువగా ఉపకరించగలందులకు కమ్యూనిస్టు నాయకులను విడుదల ఎంతైనా అవసరం గనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో అరెస్టుచేసిన కమ్యూనిస్టు, కార్మిక నాయకులను విడుదల చేయవలసిందిగా కోరుతూ ఒంగోలు పట్టణ కమ్యూనిస్టు కమిటీ కమ్యూనిస్టు నాయకులందరికీ నిర్బంధం నుండి బేషరతుగా వెంటనే విడుదల చేయాలని కోరుతూ నల్లగొండజిల్లా కోదాడు బ్రాంచ్ కమ్యూనిస్టుకమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఖమ్మంజిల్లా నుండి మహజర్లు

కమ్యూనిస్టు డిటెన్యూలను తక్షణం విడుదల చేయవలసిందిగా కోరుతూ ఖమ్మంజిల్లాలోని అనేక గ్రామాల ప్రజలు భారత ప్రధానమంత్రి, హోంశాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులకు మహజర్లు పంపుతున్నారు. ఖమ్మం తాలూకా పాపటపల్లి, జీడబంట్ల, మూటాపురం, వందనం, అల్లీపురం గ్రామాలనుంచి 12 వందలమంది తాలూకా మహజర్లు పంపించారు.

మధిర తాలూకా పాతకర్నాపల్లి గ్రామ కమ్యూనిస్టుశాఖ డిటెన్యూలను విడుదల చేయాలని తీర్మానించి, ప్రధాని నెహ్రూ, ముఖ్యమంత్రులకు టెలిగ్రాములు పంపింది.

అదేవిధంగా ఖమ్మంపట్టణ గాంధీ నగరం, శుక్రవారపేట కమ్యూనిస్టు శాఖలు తీర్మానాలు చేశాయి. (వి. వి.)

ఆత్మకూరుశాఖ తీర్మానం

డిటెన్యూలుగావుంచిన కమ్యూనిస్టు - కార్మిక నాయకులను వెంటనే విడుదల చేయాలని నెల్లూరుజిల్లా ఆత్మకూరు పట్టణ కమ్యూనిస్టు శాఖనాయ తీర్మానించాయి.

పల్నాడు తాలూకా ప్రజాసంఘాల టెలిగ్రాం

కమ్యూనిస్టు నాయకులు విడుదలకు సర్వజనీయంగా అల్లర్లు తెప్పించాయని, ప్రత్యామ్నాయ తీరనో వాడి మాపాలని కోరాయి. తీర్మానాలను టెలిగ్రాం ద్వారా ప్రభుత్వానికి పంపాయి.

పల్నాడు తాలూకా కార్యదర్శి నిర్బంధం నుండి బేషరతుగా వెంటనే విడుదల చేయాలని కోరుతూ పల్లగొండజిల్లా కోదాడు బ్రాంచ్ కమ్యూనిస్టుకమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

శాసనసభలో వారం వారం

(విశాలాంధ్ర విలేకరి)

ఫిబ్రవరి 19 న ప్రారంభమైన శాసనసభ సమావేశం రెండవ వారంలో ప్రవేశించింది. బడ్జెట్‌పై సాధారణ చర్చ పూర్తి అయింది. సోమవారం నాడు చర్చను ప్రతిపక్షం సమాప్తంచేస్తుంది. మంత్రులు జవాబిస్తారు. జవాబిచ్చే సమయంలో తాను కూడా మాట్లాడదలుచుకున్నానని సమయం కేటాయించకపోతే ముఖ్యమంత్రి - అగ్రహాన్ని కక్షించడానికో! అసలాయనకు ఆగ్రహం, అనుగ్రహం ఎప్పుడు ఎందుకవస్తాయో తెలుసుకోవడం కష్టం.

పరిశీలనలగురించి ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ దానిని మెల్లగా విద్యావ్యవస్థ సమస్యపై దర్శనా మార్చి, తదనన్తర ప్రశ్నలను ఆహ్వానించి తేబ్రి విద్యార్థి శక్తిపై జయభేరి మోగించి ఆ విద్యార్థి ఉద్యమం ఆగిపోయేటట్లు చేశారు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప. కొత్తగా చెప్పడానికి ఏమీ మిగలకుండా తుస్సుమంగా అన్ని విషయాలను చెప్పివేశారు ముఖ్యమంత్రి. అన్ని ప్రశ్నలకు అంతా తూతూ గా ప్రశాంతంగాజవాబు ఇవ్వడం, ఆగ్రహం తెచ్చుకోక పోవడం చాలాఅరుదు. అది శ్రీ నిజలింగప్ప మీద ఆగ్రహం, శాసన సభమీద అనుగ్రహంగా కూడాను! తేడా మరేమైనా కారణమా! అన్నది అప్రస్తుతం.

అలాగే శనివారం నాడు వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి మంచిగంధం చెక్క గురించిన ప్రశ్నలకు జవాబిస్తున్న సమయం. విషయం చాలా చిన్నది మన రాష్ట్రంలోని అడవులలో లభ్యమయ్యే గంధం చెక్కను బహిరంగంగా వేలం పాట పెట్టడం కలవ మనుట రాష్ట్రాల వాళ్లు హెచ్చుపాట పాడి కొనుక్కొని పోతున్నారని అదేదో మన రాష్ట్రంలోకి గంధం మాకి పరిశ్రమ కాబట్టి ఏదో ధర కట్టి యిస్తే స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించినట్లు అవుతుందని ఒక సూచన చేశారు సభ్యులు. అలాచేస్తే అక్రమార్జన కుర్చినా కాకపోయినా ఆ విషయం ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని జవాబిచ్చారు అదో అభిప్రాయం. అంతవరకూ బాగానే వుంది. కాని అంతలోనే తన్నుకు కోపం చేదిచ్చింది ఆయనకు. వేలంపాట పెట్టడంలో రెండు రకాలున్నాయనీ, బహిరంగ వేలం పెట్టడంకన్నా పరిమిత వేలం పెడితే ఎక్కువధర వస్తుందనీ, కాబట్టి పరిశ్రమ వాళ్లకు లాభం చేసినట్లు అవుతుందని కాఫీహౌస్లో అధ్యక్షులుగా తమ అనుభవాన్ని ప్రదర్శించుకొని శ్రీ కె. నాగిరెడ్డి విశ్వనాథం గారు యింకా ఏదో చెప్పబోయారుగాని ముఖ్యమంత్రి ఆగ్రహంతో "ప్రభుత్వ విధానమింతే మీ సూచన లంగీకరించలేము" అని కొంచెం కట్టినిపుడు సమాధానమిచ్చి కూర్చున్నారు. కోపం రావటానికి యిందులో కారణం ఏమంటి చెప్పండి! అయినా కోపం రాకే వచ్చింది.

క్షమాపీడితులకు అరచేతిలో స్వర్గం

అరచేతిలో స్వర్గం చూపించారు క్షామ పీడితులకు ఎనిమిది కోట్లఖర్చుతో ఒక పైపెట్ పథకాన్ని చేశామని, "ఇదిగో, అమలు పరుస్తున్నామని" సంవత్సరం క్రితం మంత్రులు చెప్పారు. అది అప్పుడే అమలు జరిపిసోరుందనీఅనుకున్నవాళ్ళు కూడా ఉండకపోతే.

చివరకపరుగుతుంది. ప్రణాళికా శాఖమంత్రి ఏమన్నారో ఇదివారుగా! ఈ పథకం ప్రణాళికలో భాగంగా ఉండాలా? లేక ప్రణాళికబైట పథకంగా ఉండాలా? అనే మీమాంసవల్ల ఈ పథకం నలిగిపోయింది సంవత్సరకాలం నుండి ఈ విషయం అంతు తేలకుండా చర్చలు జరుగుతూనే ఉన్నాయి.

అలాగే తాండవ ప్రాజెక్టు నిర్మాణం గురించి పథకాన్ని కేంద్రానికి పంపితే దానిని మార్పులు చెయ్యాల్సి ఉందని తిరిగి పంపాయి. ఇది జరిగి సంవత్సరమైందని శాసనసభలో చెప్పబడింది. ఇప్పుడే మార్పులుచేసి కేంద్రానికి పంపారట. అంటే సంవత్సరకాలం పట్టిందన్నమాట.

(ప్రజల సమస్యలు రాష్ట్ర) సమస్యలు అంటే ప్రభుత్వానికి, అధికారులకు ఎంత చులకనో, అలసత్వమో అర్థంకాకపోవడం లేదూ?

రోడ్డు నిర్మాణం — ధ్వంసం

అసలు ఈ పరిపాలనే ఢిల్లీ పాలనపై పరిపాలనలాఉందని ఒకసభ్యుడు అనడం ఎంతైనా సమయోచితంగా ఉంది.

కొన్నివేల రూపాయలు కేటాయించి, ఒక రోడ్డు నిర్మించి అది పూర్తి అయిన తరువాత ఆ రోడ్డు బద్దలుకొట్టి తూము నిర్మాణం సాగించారట. ఈవిషయాన్ని ఒక కాంగ్రెసు సభ్యుడే చెప్పాడు ఢిల్లీ పాలనపై ప్రభుత్వం అనేకసార్లు అడ్డుగుడ్డి పట్టు పట్టారేమో?

ఖమ్మంజిల్లా కాంగ్రెసు నాయకులు శ్రీ కెంగర్లా రావు గారు ఇంకో విషయం చెప్పారు. గిరిజనుల అభివృద్ధికి దిద్దుబాటు కార్యక్రమాలలో మూర్ఖపు అధికారులను నియమించారట.

దేమాండు చేస్తూ పల్నాడు తాలూకా రైతుసంఘాధ్యక్షులూ, జాలకల్లు పంచాయతీ అధ్యక్షులూ, పల్నాడు తాలూకా వ్యవసాయకూలీ సంఘ కార్యదర్శి, తాలూకా యువజనసంఘ సహాయ కార్యదర్శి మొదలయినవారు ముఖ్యమంత్రికి తంతి వార్తలుపంపారు.

కారికి, నిబ్బందికి అయ్యేఖర్చు ఒకటిన్నర లక్షల రూపాయలట. కాని గిరిజనుల కోసం వీరు కేటాయించాల్సిన సొమ్ము అరలక్షమాత్రమే! అంటే అరలక్షకు గాను దెయ్యదానికి లక్షన్నర ఖర్చుతో సిద్ధంది!

ఢిల్లీ పాలనా పరిపాలన అని మాట్లాడ లోపిందకుండా కటువుగా ఉండకుండా ఉండడానికి ఆయన ఆలా అన్నారు కాని, ఆయన మనసులో ఉన్న పోలిక ఇంకా తీవ్రమయినదే అయి వుంటుంది. ప్రాథమిక పాఠశాలలను జాతీయం చేస్తున్నామన్నారు. మళ్ళా ప్రైవేటు వ్యక్తులకే యిస్తున్నారని అంటున్నారు. ప్రభుత్వం ప్రాంతీయ భాషల్లో విద్యాబోధన అన్నారు. మళ్ళా కొత్తగా తెరిగి యూడర తెరవకపోతే నిర్బంధంగా ఇంగ్లీషు విద్యాబోధన అంటున్నారు. నిర్బంధప్రాథమిక విద్యాబోధన అన్నారు. మళ్ళా అట్టే! ఇప్పుడేమీ నిర్బంధం లేదని, కేవలం ఉపాధ్యాయులను పూడదోశారుకున్నారు. ఇవన్నీ శాసనసభలో కనిపించిన ఉదంతాలు.

ప్రతి శాఖను తిరగతోడితే పవాలక్ష దొరకుతాయి.

శాసనసభలో తెలుగుభాష

స్వర్గీయ కాళోజీ రావుగారు శాసనసభలో తెలుగు భాషకోసం ఎంత గట్టి దల చూపేవారో ప్రస్తుత సభాధ్యక్షులు శ్రీ సుబ్బారెడ్డిగారు ఇంగ్లీషుభాషను విషయంలో అంత పట్టుదల చూపుకున్నారా అని అనిపిస్తుంది. ఇంగ్లీషులో తప్ప ఆయన ఇంకో భాషలో మాట్లాడడం విన లేదు.

ఉర్దూ మాతృభాషగా కల్గుకున్న శ్రీయుత మహమూదాలీ గారు శాసనసభలో మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ మొదలైనవారు శాసనసభలో తెలుగు భాషను అర్థంచేసుకోవడానికి ఆ భాషలో జవాబు చెప్పడానికి ప్రయత్నించేస్థాయికి మనకు పంపర్తి, సంతోషంతో ఊరకలు వేసింది. కాని తెలుగు మాతృభాషగాగల శ్రీ సుబ్బారెడ్డిగారు ఇంగ్లీషులోనే మాట్లాడుకుంటే మనకు చిత్రక్షుంటుంది. ఇదివరకు తెలుగు తనం ఉట్టిపడేది. కాని యిప్పుడు ఆ వాతావరణం లేకపోయింది.

శ్రీ సుబ్బారెడ్డిగారు సభాధ్యక్షులుగా ఎన్నికైనప్పుడు ప్రతిపక్షనాయకులు శ్రీ సుందరయ్యగారు అభినందనలను తెలుపుతూ తెలుగులోనే సభా కార్యక్రమాన్ని కొనసాగించాలని అధ్యక్షస్థానాన్నిచేశారు.

ఇంతేకాదు ప్రభుత్వాన్ని శ్రీ సుబ్బారెడ్డిగారికి ఇదేమీ దుస్సాధ్యమైన పని కాదు ముఖ్యంగా పర్యవేక్షణకు సంబంధించిన సంఖ్య లేలుగు కామలో మాట్లాడితే కేవలం అర్థం చేసుకోగలుగుతున్నారనే విషయాన్ని గుర్తుచేసుకుంటే కేవలం భాష మీద అభిమానం, ప్రేమ దృష్ట్యానే కాక పరిస్థితులు దృష్ట్యా తెలుగు మాట్లాడటం అవసరమనికూడా విదితమౌతుంది.

కైరోయి కార్యనిర్వాహకవర్గ మాజీ సభ్యుడు ఎస్. ఎస్ అవాకర్ తన స్వగ్రామంలో కనిపోయాడు.

సోషలిస్టు దేశాలతో భారత్ మైత్రీ బంధాలు

మాస్కోలో పత్రికాగోష్ఠిలో శ్రీ ఆర్. కె. నెహ్రూ వివరణ

మాస్కో, మార్చి 3

"భారత-చైనా సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కారం కావాలనే విషయంలో సోవియట్ యూనియన్‌కు మాకూ ఏకాభిప్రాయముందని" భారత చైనా సరిహద్దు వివాదంపై న్యూఢిల్లీలో సంభాషణల జరిపిన భారత విదేశాంగ వ్యవహారాలశాఖ సహాయశాఖ కార్యదర్శి ఆర్. కె. నెహ్రూ నేటిరాత్రి పత్రికా విలేఖరులతో చెప్పారు.

"అయితే ఆ పరిష్కారం మా గౌరవ ప్రతిష్ఠలకు అనుగుణంగా ఉండాలి." అని ఆయన తెలియజేశారు.

మరొకాన్ని ప్రశ్న లకు సమాధానమిస్తూ ఇంకా యిలా అన్నారు. "సోవియట్ సైనిక సహాయాలపై మేము కన్నేశాం. దర్శించలేదు. భారత అభివృద్ధికి గాను ఆర్థిక సహాయంపై ఆయనతో సంభాషించాను. ఆయన పైపు చాలా అనుకూలంగా ఉందని తెప్పటానికి మేము సంతోషిస్తున్నాము."

1956 లో అంతర్యుద్ధ ప్రస్తుత పరిస్థితి ప్రణాళికలోని 17 ప్రభుత్వ పరిశ్రమలలో 6 పరిశ్రమలకు సహాయం చేయటానికి సోవియట్ యూనియన్ సూత్రప్రాయంగా ఆమోదించిందని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

భారత - చైనా సరిహద్దు సంక్షోభంలో సోవియట్ యూనియన్ "ఏవిధమయిన రాజీని ప్రతిపాదించలేదని, అయితే భారత పరిస్థితిని సోవియట్ యూనియన్ "అవగాహన" చేసుకుందని ఆయన అన్నారు.

యుగోస్లావియా, హంగేరి, పోలెండు జెకోస్లావేకియా, సోవియట్ యూనియన్ తదితర తూర్పు యూరప్ దేశాలలో ముఖ్యంగా భారతదేశంతో ఉండే ఆర్థిక సంబంధాలపై ఎక్కువ సంభాషణలు జరిగాయని, ప్రభుత్వ పరిశ్రమలకు యిచ్చేసహాయంపై సంభాషణలు కేంద్రీకరించి జరిపినట్లు శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ పందర్భ ప్రణాళికలో కోట్ల పౌండ్ల విలువచేసే సహాయాన్ని భారత దేశానికి ఇవ్వటానికి సోవియట్ యూనియన్ కాగ్రాసంగాని దేశ ఇవ్వటంగాని జరిగిందని ఆయన అన్నారు.

తాను పర్యటించిన దేశాలలో పరిశ్రమ సమస్యమీద భారత విధానాన్ని, పరిస్థితిని బాగా అర్థంచేసుకున్నారని" ఆయన విస్పష్టంగాతెప్పారు.

కొలంబో ప్రతిపాదనల ఎడలభారత, చైనా సైన్యములమీద సోవియట్ అభిప్రాయాన్ని ఏమైన కనుక్కోవడానికి ఇష్టపడ్డారా అన్న ప్రశ్నకు "నిర్దిష్టంగా ఏ అభిప్రాయం తెలియజేయలేదు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

కర్నెల్‌తో జరిపిన సంభాషణలలో భారత కమ్యూనిస్టులు అరెస్టుల గురించి ప్రస్తావనరాలేదని మరొకప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

పశ్చిమ దేశాల నుండి సైనికసహాయం తీసుకోవడం భారతతటస్థ విధానంవ్యాగా రాజీపడటమేనని. అని సోవియట్ యూనియన్ నుండి ఏమైనా కూడాన వచ్చిందా అన్న ప్రశ్నకు "లేదు" అని శ్రీ నెహ్రూ సమాధానం ఇచ్చారు.

ఇంకా ఇలా అన్నారు.

"భారతదేశానికి, సోషలిస్టు దేశాలకు మధ్య ఉన్న సర్ సంబంధాలకు మేం అత్యంత ప్రాముఖ్యత యిస్తున్నాం. సోషలిస్టు దేశాలతో వాణిజ్యం అంతకంతకు పెరుగుతూంది తయారు చేయబడిన వస్తువులను ఎగుమతి చేయటానికి యిది అత్యంత దోహదకారి సోషలిస్టుదేశాలనుండిదిగుమతి చేసుకునే వాటికి మనం యాంత్రికులలో కి చెల్లిస్తున్నాం. మేం ఈ దేశాలతో వాణిజ్యాన్ని మరింత విస్తృతపరచాలి."

కలకత్తా స్వర్ణకారుల ఆందోళన

కలకత్తా, మార్చి 3

బంగారం కంట్రోలు పుత్రుల్లకు మన దేశంలోని చాలా పెద్ద గృహ పరిశ్రమకు నష్టం కాబట్టిల్లిందనీ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకే తీరని విఘాతం కల్గిందనీ స్వర్ణకారులు, బంగారం వ్యాపారులు కలిసికట్టుగా జరిపిన ఒక పెద్ద బహిరంగ సభలో నిరసించారు.

దాదాపుసగం దొంగబంగారం నిల్వలను కనికి తేలడానికీ, దొంగ దేశవేతనులకోసం ఢిల్లీ ప్రభుత్వం తీసుకునే సకల చర్యలను తాము బలపర్చడానికి సిద్ధంగా వున్నామని తాము ప్రకటించారు.

అయితే, స్వర్ణకారులకు త్తికి సరిపడా బంగారాన్ని అందించాలనీ, ప్రస్తుత నిబంధనల పరంగా లెక్కల పద్ధతి సులభం చేయాలనీ, మిగిలిపోయిన హామీలు తమ్మి కలకు విడుదలచేయవలసిందని తాము సభలో విజ్ఞప్తిచేశారు.

బంగారు కంట్రోలు నిబంధనలమూలంగా తెనాలిలో సుమారు 500 మంది స్వర్ణకారులు నిరుద్యోగులయ్యారు. ఇందులో 200 కుటుంబాలవారు పస్తులుంటున్నారు. వారి సహాయార్థము తెనాలి పట్టణ హోటల్, మర్చంట్స్ అసోసియేషన్ వారు సుమారు 15 బస్తాల బియ్యమూ, పట్టణ మరాఠులు, పట్టణ కాండి, బంగారు పనివారల సంఘమువారు 15 బస్తాలు బియ్యమూ పరూలు చేసి యిచ్చారు. వాటిని 17-2-68 నుండి పెద్దవారికి రోజూ 1½ కిలోలు, పిల్లలకు 8 అరకిలోలు చొప్పున పంచుతున్న దృశ్యం.

నాగార్జున సాగర్ పని ఆపుజేయాలట

మైసూరు ప్రభుత్వ వితండ వాదన

బెంగుళూరు, మార్చి 3

నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంకా సాగించినట్లయితే మైసూరు ప్రభుత్వం నది ఎగువభాగంలో తాము ప్రాజెక్టులను నిర్మించక తప్పదని మైసూరు ప్రభుత్వ ముఖ్యమంత్రి శాసనసభలో తెలియజేశారు.

గవర్నరు ప్రసంగానికి జరిగిన చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి ఇంకా ఇలా అన్నారు:

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గనుక తన ప్రాజెక్టులను నిర్మించితే, ఇక నది ఎగువ భాగంలో మనం ఎటువంటి ప్రాజెక్టులను నిర్మించకూడదనికి ఎలుగెత్తని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీటుగా చేస్తుందని ఎవరూ భయపడక్కరలేదు.

మైసూరు రాష్ట్ర) ప్రయోజనాలను కాపాడటంలో మైసూరు ప్రభుత్వం ఎంత మాత్రం వెనుకాడదు. ఇది దేశ సమైక్యతకు ప్రమాదకరమైనదిగా ఎంచుకోకుండా మైసూరులోని మెట్ట ప్రాంతాలలో ప్రజల నీటి సౌకర్యం కోసం కలవులు సంధించింది చాలా భారీ పథకాలున్నాయి. అందుచేత తమరుద్యోగాలకోసం అనేకమంది జనం తమ విషయంపై తమకున్నాయని జనం పోలీ ట్రిబ్యునల్ ముందు కుతీసుకుపోతారు" అనిఅన్నారు.

జోహారులు

(1 వ పేజీ తరువాయి)

వి. జి. కేశవాంజీ, శ్రీ యుసుఫ్ షరీఫ్ ప్రసంగించారు.

ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ జాతీయ కేంద్ర ప్రసాద్ గాంధీ యుగానికి సంబంధించిన అత్యంతశక్తివంతమైన వ్యక్తి అనీ, ఆయన మరణంతో గాంధీ యుగం బాధాపూర్వకంగా ప్రస్తుతమైందనీ చెప్పారు. మహాత్మా గాంధీ వాయువత్వాన దేశస్వాతంత్ర్యం కోసం పోరాడిన వాయువు ఒకరి వెంట ఒకటి కిల్లిపోతున్నారనీ, అందుకనే గాంధీయుగం ముగింపు వస్తున్నదని తాను భావిస్తున్నానన్నారు.

మన రిపబ్లిక్ ఏర్పడగానే డాక్టర్ రాజేంద్రప్రసాద్ మన దేశానికి రాష్ట్రపతి అయ్యారు. అందువలన ఇంకా మనం అనుసరించదగిన రాజ్యాంగ సంప్రదాయాలకు పునాదివేసిన గొప్ప నాయకత్వం ఆయనదేఅవుతుందని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో యింకా ఇలా అన్నారు:

"రాజేంద్రబాబుకు లోపాల్లో సర్వసాధారణమే నేను చేసి నిలబడేటప్పటికి వందలాది విషయాలు మనసులోకి వస్తున్నాయి. దాదాపు 45 సంవత్సరాలు పాటు మేమిద్దరం కలసి పనిచేయడమే దానికి కారణం. స్వాతంత్ర్య సమర కాలములోనే మేము సన్నిహితంగా కలసి పనిచేశాం ఆయన వారి ఆయన దేశానికి మొట్టమొదటి రాష్ట్రపతి కావడం, నేను ప్రధానమంత్రి కావడం సంభవించింది. అందువలన రాజ్యాంగ రీత్యాను, వ్యక్తిగతంగానూ కూడా మేమిద్దరం సన్నిహితంగా వుండి పనిచేయడానికి మరింత అవకాశం లభించింది

రాజేంద్రబాబుకు సంబంధించిన అనేక విషయాలను నేను తెలుసుకోగలిగాను. ఆయన గొప్పవక్తయేకాక న్యాయవాది, ఒక గొప్ప నాయకుడు ఆయన పోరాడంతో నేను కొంతవరకు వొంటరివాడి నైనానని భావం కలుగుతున్నది.

మన దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని సాధించడంలో డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చక్కటి పాత్ర ఏమీలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రసంగాలు పూర్తి అయిన తరువాత సభలో అందరూలేచి మౌనంగా నిలబడి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌కు తమ శ్రద్ధాంజలిని సమర్పించారు.

రాజేంద్రప్రసాద్ మృతికి సంతాపాలు

విజయవాడ, మార్చి 3

మాజీ రాష్ట్రపతి శ్రీ రాజేంద్ర ప్రసాద్ మృతికి సంతాపం వెల్లడిస్తూ అనేక సంస్థలవారు తీర్మానాలు చేశారు. అనేచోట్ల సంతాపసభలు కూడా జరిగాయి.

విజయవాడ పట్టణ గవర్నరుసంఘం, నెల్లూరు గాంధీ మిషన్, కృష్ణ జిల్లా సమితి, తెనాలి మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్, భద్రకేశ్వరం పి. డబ్ల్యు. డి. వర్కర్సు యూనియన్, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుల్ ఎంప్లాయీస్ యూనియన్ తెనాలి, విజయవాడ శిక్షణ కేంద్ర స్కూల్ మ్యూనిసిపల్ ఎలిమెంటరీ స్కూల్స్, విజయవాడ సాంఘిక కార్మికులు, విజయవాడ విద్యుచ్ఛక్తి కార్మికులు, విజయవాడ పెయింటర్ షేడు లిమిటెడ్ యూనియన్ సంఘం, బందరు జాతీయ మహమ్మదీయులకు సభలు పి. వి. కె. సమావేశాలు జరిపి సంతాపం వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నరు కార్యదర్శి శ్రీ గోపాలరావు కాపూర్, శ్రీ పెనుమూరి సత్యనారాయణగారు సంతాప ప్రకటనలు చేశారు.

పోలవరంలో హర్తాళ్ జరిగింది.

ఆఫ్రికా దేశాలలో మనపై చైనాప్రచారం

అరికట్టగల్గామని శ్రీచమన్‌లాల్

న్యూఢిల్లీ, మార్చి 3

ఆసియా, ఆఫ్రికా రాజ్యాల్లో మన దేశంపై చైనా సాగించుకున్న దుష్ప్రచారాన్ని, సోషలిస్టుసభలో పాల్గొన్న భారతీయ ప్రతినిధివర్గం ఎదిరించి, చెప్పుకోవడ్డ విజయాన్ని సాధించిందని, పార్లమెంటు సభ్యులు, ఆసియాసభకు భారత ప్రతినిధివర్గ నాయకుడుగా వ్యవహరించిన శ్రీ దివాన్ చమన్‌లాల్ నేడు యిక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ అన్నారు.

భారతదేశం తటస్థ విధానాన్ని వదిలేసిందనీ, భారత దైనందినాదాన్ని పుట్టించిన బాధ్యతంతా భారత దేశాలదేనని, ఆఫ్రికా దేశాల్లో చైనా పెద్ద పెట్టున ప్రచారం చేసింది. భారతీయ ప్రతినిధివర్గం, మన విదేశ విధానాలు, సూత్రాలను ఆఫ్రికా వారికి వెల్లడిచేసి, చైనా దుష్ప్రచారాన్ని త్రిప్పికొట్టగలిగిందని శ్రీ చమన్‌లాల్ చెప్పారు.

"యుద్ధం నేడు రాజకీయాలకు సమాంతరంగానే సాగించడమే అని చెనిన్ అంగీకరించిన సిద్ధాంతమే నేటికీ సరియైనదే. అయితే సోషలిస్టుదేశం విస్తరణయుద్ధానికి పూనుకోవడం ఏమాత్రం అనుమతించరానిది. అలాపూనుకోవడం అనవసరమూ, సోషలిస్టుదేశ మేకీ ప్రపంచ యుద్ధాన్ని ప్రారంభించడం అసంభవం.

అణ్యస్త్రాలు రాకటంతో యుద్ధ స్వభావమే మారిపోయిందనే కృశ్చేవ్

పాక్-చైనా సరిహద్దు ఒడంబడికపై పెకింగ్‌లో సంతకాలు

ఒడంబడిక పాఠం ప్రకటన

పెకింగ్, మార్చి 2

కాశ్మీర్‌లో ప్రస్తుతం పాకిస్తాన్ ఆక్రమణకింద ఉన్న ప్రాంతానికీ, చైనాలోని సింకియాంగ్ రాష్ట్రానికీ మధ్య పరిహద్దును గురించిన ఒడంబడికపై పాకిస్తాన్ విదేశాంగమంత్రి భుట్టో, చైనా విదేశాంగమంత్రి చెన్‌యీ నేడు పెకింగ్‌లో సంతకాలు చేశారు.

చైనా ప్రజా రిపబ్లిక్ అధ్యక్షుడు లీషావ్ చీ, ప్రధాని చౌ ఎన్ లై సమక్షంలో ఈ సంతకాల కార్యక్రమం జరిగిందని 'సిన్‌హువా' వార్తాసంస్థ ప్రకటించింది.

సంతకాల అనంతరం ఉభయపక్షాల కారూ గౌరవంగా కరస్పర్శ చేసుకుని, పరస్పరం అభినందించుకుంటూ టోస్ట్ త్రాగి పానీయం సేవించారని ఈ వార్తా సంస్థ తెలిపింది.

ఒడంబడిక పాఠం

కరాచీ, మార్చి 2

చైనా - పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడిక పాఠాన్ని నేడు పాకిస్తాన్ విడుదల చేసింది.

చైనాలోని సింకియాంగ్ రాష్ట్రానికీ పాక్ ఆక్రమిత కాశ్మీర్‌కీ మధ్యగల సరిహద్దును ఈ ఒప్పందం నిర్ణయించింది. ఈ ఒప్పందంలో ఉపోద్ఘాతంతో పాటు 7 నిబంధనలున్నాయి.

మొదటి నిబంధన, సాంప్రదాయికంగా ఉండే సైనికి లక్షణాలను, ముఖ్యంగా నీటిపాలు హద్దులనుబట్టి ఈ సరిహద్దును నిర్ణయించడానికి ఉభయ పక్షాలు అంగీకరించాయని తెల్పుతున్నది. రెండవ నిబంధన ప్రకారం ఈ సరిహద్దు ఎక్కడనుండి ఎక్కడ వరకు ప్రాంతాలు మీదుగా ఉంటే దీ తెలియజేయబడింది. ఈ సరిహద్దు గీత వాయవ్యంనుండి కొంత దూరం తూర్పుగాను, మరికొంత దూరం అగ్నేయ దిశగాను, పోతుంది. అంటే కిరి మింపాకా, భార్వాకాయ్, కుటి జల్లా, పార్పక్ గుండా ఖుంజరాబ్, కనుమవరకు ఉంటుంది.

తర్వాతా ప్రాంతం పాకిస్తాన్ వైపున ఉంటుంది. తరువాత ఈ సరిహద్దు గీత కారకోరం పర్వతం మీదుగా తూర్పు దిక్కుగా కనుమవుదాటి, బిఏర్ డ్రం కొండ మీదుగా కారకోరంకనుమ చివరి వరకు ఉంటుంది.

కాల్గర నిబంధన ప్రకారం ఉత్తుడి కేయుక్త సరిహద్దు పంఘాన్ని నియమిస్తారు. ఈ సంఘం సరిహద్దు ప్రాంతంలో కొలతలు పూర్తి చేసి సరిహద్దుకు సంబంధించిన మ్యాపులను తయారు చేస్తుంది. సరిహద్దు తెలియజేసే గుర్తులు ఎక్కడ వుండాలో కూడా ఈ సంఘం నిర్ణయిస్తుంది.

అయిదవ నిబంధన ప్రకారం సరిహద్దు నిర్ణయం పూర్తిఅయిన తర్వాత ఉభయపక్షాల మధ్య మరేమైనా ఇతర విభేదాలు వచ్చినటయితే అవి, శాంతియుతంగాను, స్నేహపూర్వకంగాను సంభాషణల ద్వారానూ పరిష్కరించుకోబడుతాయి.

ఆరవ నిబంధనలో ఈ ఒప్పందం శాశ్వతమైనదని, కాశ్మీర్ సమస్య పరిష్కారం అయిన తరువాత, అప్పుడు ఈ ప్రాంతం పై పార్శ్వభౌమాధికారం పొందే దేశం తిరిగి చైనాతో సంభాషణలు ప్రారంభిస్తుందని ఉన్నది.

ఒకవేళ పాకిస్తాన్‌కే గనుక ఆ అధికారం లభించినట్లయితే ప్రస్తుతం చేసుకున్న ఒప్పందం యథాతథంగా అమలు జరుపబడుతుంది.

ఏడవ నిబంధన ప్రకారం ఈ ఒప్పందం సంతకాలు పూర్తయిన తేదీ నుండి అంటే నేటినుండి అమలులోకి వస్తుంది. ఈ ఒడంబడికకు కేవలం ధ్రువీకరణ అవసరంలేదు.

ఈ ఒప్పందాన్నిగురించి పాకిస్తాన్ విదేశాంగశాఖ అధికారి ఒకరు పత్రికల వారితో మాట్లాడుతూ, ఈ సరిహద్దులో అసలు చైనాకు-పాకిస్తానుకు మధ్యగల వివాదప్రాంతం విస్తీర్ణం 3400 చ॥ మైళ్ళు అన్నారు.

తుది ఒప్పందం ప్రకారం ఈ వివాద ప్రాంతంలోని 1950 చ॥మై పాకిస్తాన్ పొందింది. ఇందులో చైనా అధీనంలో ఉన్న 700 చ॥మై ప్రాంతం కూడా వున్నది.

ఈ ఒప్పందం ప్రకారం చైనా 2,050 చ॥ మైళ్ళ ప్రాంతాన్ని పొందిందని ఆయన తెలియజేశారు.

ఈ వివాద ప్రాంతంలోని ప్రజలు స్థిర నివాసంలేని దిక్కుమాలినవి, తిరుగు జాతరని, ఈ ప్రాంతంలో నీరు చాలా పలుచగా అక్కడక్కడా ఉంటారని ఆ అధికారి అన్నారు. అయితే ఈ ప్రాంతంలో ఉండే జనాభా ఎంతో చెప్పలేకపోయారు.

హుంజా రాష్ట్రంలోని కొంతభాగాన్ని పాకిస్తాన్ కబళించి వేశాడు.

తన రక్షణక్రింద ఉంటున్న ఆక్రమిత కాశ్మీర్‌కు - సింకియాంగ్ రాష్ట్రానికీ మధ్య ఒక ఖచ్చితమైన సరిహద్దును నిర్ణయించేటందుకు చర్చలు జరుపుతామని పాకిస్తాన్ 1961 మార్చి 28వ తేదీన చైనాకు తెలియజేసింది.

ఈ 800 మైళ్ళ పొడవుగల సరిహద్దు జిషియాంగ్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ కలిసే అగ్నేయ మూలమండి నిత్తి తిరస్కరించాయి.

నిస్తుపార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడూ, పెకింగ్ మేయరూ అయిన పెంగ్‌చెన్ ఈ సభలో ప్రసంగిస్తూ, "భారత - చైనా సరిహద్దు ఒడంబడికను తిరస్కరించుకోవడంకు సంప్రతింపులు జరుపుతానో లేదో భారత దేశం నిర్ణయించుకోవలసిన సమయం వచ్చిందని, అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"భారత దేశానికి ఆ ఉద్దేశమే ఉన్నట్లయితే ఈ సంప్రతింపులను తక్షణమే ప్రారంభించవచ్చు. సంప్రతింపులకు భారతదేశం గనుక ఇంకా సిద్ధంగా లేనట్లయితే, చైనాఒంటరిగా చేపట్టియుండ గలదు.

"పాక్ - చైనా సరిహద్దుఒప్పందంపై సంతకాలు జరగడం, కాశ్మీరుపై యాజమాన్యం విషయమై జరుగుతూన్న సంప్రతింపులకు గాని, ఆ సమస్యా పరిష్కారానికి గాని ఎంతమాత్రమూ ప్రతిబంధకం కాదు.

"చైనా, పాకిస్తాన్‌లమధ్య ఈఒప్పందాన్ని వ్యతిరేకించడానికి భారత ప్రభుత్వం కాశ్మీర్ సమస్యను ఉపయోగించుకోవడం పూర్తిగా నిష్ప్రయోజనం.

"భారతప్రభుత్వం తన పొరుగు దేశం (చైనా)తో సరిహద్దుసమస్యను పరిష్కరించుకోడానికి నిరాకరించడమే కాకుండా, తన పొరుగుదేశాలు తమతమ సరిహద్దుసమస్యలను పరిష్కరించుకోడంలో ఆటంకాలు కల్పించడానికి ప్రయత్నించడం, సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు మాత్రమే లాభకరం" అని పెంగ్‌చెన్ అన్నారు.

పాక్ విదేశాంగమంత్రి భుట్టో ఈ సభలో ప్రసంగిస్తూ, కాశ్మీర్ సమస్యపై భారత దేశంతో పాక్ సంప్రతింపులు జరుపడం కొనసాగిస్తుందని అన్నారు. చైనాతో శాంతియుతంగా తగాదాలు పరిష్కరించుకోగలమని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారం గౌరవప్రదంగా పరిష్కారం చేయబడే వరకు పాకిస్తాన్ ప్రయత్నించాలని భారత - పాకిస్తాన్ ప్రభుత్వాలు ప్రకటించే వాటికే ఈ సంభాషణలు ప్రారంభమయినవనీ, చైనాతో పాకిస్తాన్ జరిపే సంభాషణలకు, చైనా-భారత సరిహద్దు తగాదాకు ఎటువంటి సంబంధంలేదని అతేమాత్రం పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ భారతదేశం మినహా చైనా - పాక్ ఒప్పందంపట్ల ఎవరూ తమ అభ్యంతరాన్ని తెలియజేయడన్నారు.

బిటన్, అమెరికాలు సరిహద్దు ఒప్పందంపై ప్రస్తుతం సంతకాలు జరపటంపట్లతమఆందోళనను వ్యక్తంచేశాయి గాని పాకిస్తాన్ ప్రభుత్వంపై ఎటువంటి ఒత్తిడి తేలేదన్నారు.

1962 అక్టోబరు తరువాత ఒప్పందం చేసుకునే సమయంలో, మీ ప్రయత్నాన్ని ఎందుకల్ల తురితత మరుగా కొనసాగించారని అడిగిన ప్రశ్నకు ఆయన ఎటువంటి సమాధానం చెప్పలేదు.

ఒడంబడిక గౌరవార్థం పెకింగ్‌లో సభ

పెకింగ్, మార్చి 2

పాక్ - చైనా సరిహద్దు ఒడంబడిక గౌరవార్థం పెకింగ్‌లో నేడు పదివేలమందితో సభ జరిగింది. చైనా కమ్యూనిస్టుపార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడూ, పెకింగ్ మేయరూ అయిన పెంగ్‌చెన్ ఈ సభలో ప్రసంగిస్తూ, "భారత - చైనా సరిహద్దు ఒడంబడికను తిరస్కరించుకోవడంకు సంప్రతింపులు జరుపుతానో లేదో భారత దేశం నిర్ణయించుకోవలసిన సమయం వచ్చిందని, అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"భారత దేశానికి ఆ ఉద్దేశమే ఉన్నట్లయితే ఈ సంప్రతింపులను తక్షణమే ప్రారంభించవచ్చు. సంప్రతింపులకు భారతదేశం గనుక ఇంకా సిద్ధంగా లేనట్లయితే, చైనాఒంటరిగా చేపట్టియుండ గలదు.

"పాక్ - చైనా సరిహద్దుఒప్పందంపై సంతకాలు జరగడం, కాశ్మీరుపై యాజమాన్యం విషయమై జరుగుతూన్న సంప్రతింపులకు గాని, ఆ సమస్యా పరిష్కారానికి గాని ఎంతమాత్రమూ ప్రతిబంధకం కాదు.

"చైనా, పాకిస్తాన్‌లమధ్య ఈఒప్పందాన్ని వ్యతిరేకించడానికి భారత ప్రభుత్వం కాశ్మీర్ సమస్యను ఉపయోగించుకోవడం పూర్తిగా నిష్ప్రయోజనం.

"భారతప్రభుత్వం తన పొరుగు దేశం (చైనా)తో సరిహద్దుసమస్యను పరిష్కరించుకోడానికి నిరాకరించడమే కాకుండా, తన పొరుగుదేశాలు తమతమ సరిహద్దుసమస్యలను పరిష్కరించుకోడంలో ఆటంకాలు కల్పించడానికి ప్రయత్నించడం, సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు మాత్రమే లాభకరం" అని పెంగ్‌చెన్ అన్నారు.

పాక్ విదేశాంగమంత్రి భుట్టో ఈ సభలో ప్రసంగిస్తూ, కాశ్మీర్ సమస్యపై భారత దేశంతో పాక్ సంప్రతింపులు జరుపడం కొనసాగిస్తుందని అన్నారు. చైనాతో శాంతియుతంగా తగాదాలు పరిష్కరించుకోగలమని అన్నారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారం గౌరవప్రదంగా పరిష్కారం చేయబడే వరకు పాకిస్తాన్ ప్రయత్నించాలని భారత - పాకిస్తాన్ ప్రభుత్వాలు ప్రకటించే వాటికే ఈ సంభాషణలు ప్రారంభమయినవనీ, చైనాతో పాకిస్తాన్ జరిపే సంభాషణలకు, చైనా-భారత సరిహద్దు తగాదాకు ఎటువంటి సంబంధంలేదని అతేమాత్రం పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ భారతదేశం మినహా చైనా - పాక్ ఒప్పందంపట్ల ఎవరూ తమ అభ్యంతరాన్ని తెలియజేయడన్నారు.

బిటన్, అమెరికాలు సరిహద్దు ఒప్పందంపై ప్రస్తుతం సంతకాలు జరపటంపట్లతమఆందోళనను వ్యక్తంచేశాయి గాని పాకిస్తాన్ ప్రభుత్వంపై ఎటువంటి ఒత్తిడి తేలేదన్నారు.

1962 అక్టోబరు తరువాత ఒప్పందం చేసుకునే సమయంలో, మీ ప్రయత్నాన్ని ఎందుకల్ల తురితత మరుగా కొనసాగించారని అడిగిన ప్రశ్నకు ఆయన ఎటువంటి సమాధానం చెప్పలేదు.

అమెరికా వ్యాఖ్య

వాషింగ్టన్, మార్చి 2

పాక్-చైనా సరిహద్దు ఒడంబడిక పాకిస్తాన్ ప్రయోజనాలకు దోహదకరం అయినట్లుగా కనబడుతున్నదనీ, కాని, కాశ్మీర్ గురించి, జరుగుతూన్న భారత, పాకిస్తాన్ సంప్రతింపులపై దీని ప్రభావం ఎలా ఉంటుందనేది అందోళనకరమనీ, అమెరికా విదేశాంగ శాఖాధికారి వ్యాఖ్యానించాయి.

పాక్-చైనా ఒడంబడికపైసంతకాలు జరిగినందుకు అమెరికా విదేశాంగశాఖ వర్గాలు ఆందోళన పొందుతున్నట్లు కనబడుతూంది.

ఈ సందర్భంలో అమెరికా ప్రభుత్వ అభిప్రాయాలను తెల్పకుండా పాకిస్తాన్ వ్యవహరించిందనీ, ఇది విచారకరమనీ ఇక్కడి రాజకీయ వర్గాలంటున్నారు.

భారత్ నిరసన

పాక్-చైనాసరిహద్దుఏదీలేదని మరొకసారిస్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 2

అక్రమిత కాశ్మీర్ ప్రాంతానికి చెందిన సరిహద్దును నిర్ణయిస్తూ పాకిస్తాన్‌తో చైనా ఒడంబడిక చేసుకున్నందుకు భారత ప్రభుత్వం చైనాకు తన నిరసనను తెలియజేసిందని విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

ఈ నిరసన చైనా ప్రభుత్వానికి నేడు అందజేయబడింది.

పాకిస్తాన్‌కు చైనాతో సరిహద్దు అనేది లేదు. ఇప్పుడు సంతకాలు జరిగిన ఒప్పందం పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌కు, చైనాకు మధ్యగల సరిహద్దును మాత్రమే తెలియజేస్తున్నది.

ఈ విషయం ప్రధాని నెహ్రూ పార్లమెంటులో ప్రకటించినట్లు ఈ ఒప్పందాన్ని గుర్తించబోమని నిరసనలో స్పష్టపర్చాయి.

చైనా-పాక్ ఒప్పందంపై సంతకాలు చేయడానికి భుట్టో పెకింగ్ వెళుతున్నారని తెలిసినవెంటనే భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు తన తీవ్ర నిరసనను తెలియజేసింది.

అతే, ఈ ఒప్పందాన్ని గురించి ఎటువంటి వ్యాఖ్యానం చేయడానికి ఆ ప్రతినిధి నిరాకరించాయి.

భారత దేశంలో 90 లక్షల సైకిళ్లు

న్యూఢిల్లీ, మార్చి 2

మనదేశంలో 1961 డిసెంబరు 31వ తేదీ నాటికి తొంభై లక్షల సైకిళ్ళు వాడుకలో ఉన్నాయి. పరిశ్రమలశాఖ మంత్రి తన విషయాన్ని నేడు లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో 1951 - '52 సంవత్సరంలో - అంటే మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రారంభం నాటికి వాడుకలో వున్నవి ఇరవై లక్షల సైకిళ్లు మాత్రమే యూడేవ ప్రణాళిక ఆఖరు నాటికి ఒకకోటి ఇరవై లక్షల సైకిళ్లు వాడుకలో ఉండగలవని అనుకొంటున్నామన్నారు.

కొలంబో ప్రతిపాదనలపట్ల చైనా విముఖత

భారత విదేశాంగ శాఖ అధికారి వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 2

కొలంబో ప్రతిపాదనలను చైనా పూర్తిగాతిరస్కరించినదరి, భారతదేశం తిరస్కరించిన త్రిమాత్ర ప్రతిపాదనలకే అనుకూలిస్తున్నారని భారత విదేశాంగ శాఖాధికారి వ్యాఖ్యానించారు.

చైనా సాయుధదళాలు 1959 నవంబరు 7వ తేదీ నాటి అధీన ప్రాంతం నుండే గాక, దానికంటే ఇంకో 20 మైళ్ళదూరం ఉపసంహరించి బుద్ధాయని చైనా రక్షణ మంత్రిత్వశాఖ విడుదలచేసిన ప్రకటనపై ఆయన వ్యాఖ్యానిస్తూ, పై విధంగా అన్నారు.

చైనా ప్రభుత్వ ప్రకటనలో వివరించిన పాత గస్తీ కేంద్రాలు అనే ప్రాంతాలను గురించి ప్రస్తావించగా ఆ ప్రాంతాలకు సూచ్చి పూర్తి పరిశీలన జరిపి చెప్పటం కష్టమవుతున్నదన్నారు.

భారతదేశం కొలంబో ప్రతిపాదనలకు పూర్తిగా అంగీకరించిందని, కొలంబో రాజ్యాలు, చైనాను తమ ప్రతిపాదనలు ఆమోదించేటట్లు ఒప్పించ గలవని, తద్వారా భారత - చైనాల నాటిని అనుకున జరపటానికి దోహదం చేయగలవని ఆయనఆశాభావం వ్యక్తం చేసారు.

చైనా తన త్రిమాత్ర ప్రతిపాదనలు అమలు జరిపి, కొలంబో ప్రతిపాదనలను తిరస్కరించడంవల్ల ఉభయ దేశాల మధ్య సంభాషణల ప్రారంభం కాదదాని కవసరమైన వాతావరణాన్ని సృష్టించలేదని, తదర్థ ఇంకా ఉభయ దేశాలమధ్య ఉద్రిక్తతను పెంచడానికే ఉపయోగపడుతుందనీ ఆయనఅన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో నెహ్రూ వ్యతిరేక ప్రదర్శనశాలకు మంత్రుల మద్దతు

శాసనసభలో చర్చకుతేదలచిన సభ్యునికి వ్యతిరేకంగా డిప్యూటీ స్పీకర్ వింత వైఖరి

లక్నో, మార్చి 2

ఉత్తర ప్రదేశ్‌లో జనసంఘం, ఆర్. యస్ యస్ సంస్థలు అమీనుద్దౌలా పార్కులో జరుపుతున్న నెహ్రూ వ్యతిరేక ఎగ్జిబిషన్‌కి శ్రీమతి సుచేత కృపలాని మొదలగు రాష్ట్ర మంత్రులు కొందరు మద్దతు ఇస్తూన్నవిషయంపై నేడురాష్ట్రశాసనసభలో నానాగల్లంతు జరిగింది.

ఈ సమస్యను లేవనెత్తిన ఇండిపెండెంటు సభ్యుడు శ్రీరాంశర్మను డిప్యూటిస్పీకరుమార్షల్‌తో బయటికి లాగించివేయగా అందుకు నిరసనగా జనసంఘ సభ్యులు తప్ప తక్కిన ప్రతిపక్షాల వారంతా వాకౌట్ చేశారు. నెహ్రూను బలపరిచేవ్యక్తిపై ఇటువంటి అహాయిత్యం జరుగుతూవుంటే తాము సహించలేమని చెప్పుతూ కొంతమంది కాంగ్రెస్‌వారు కూడా వాకౌట్ చేశారు.

జరుగరపడంకోసం చేసు కాంగ్రెస్ అసెంబ్లీ పెండెంట్ సభ్యుడు కాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించాడు.

తన ఈ కాయిదా తీర్మానం పై రూలింగ్ ఇవ్వబలసిందిగా శ్రీ కర్మ నేడు శాసనసభ సమావేశం కాగానే అధ్యక్షస్థానంలోఉన్న డిప్యూటీ స్పీకర్‌ని కోరారు.

ఈ కాయిదా తీర్మానానికి తాను అనుమతి నిరాకరించానని డిప్యూటీ స్పీకర్ తెలిపారు. దానిమీదట ప్రభుత్వ దృష్టికి తెచ్చే ప్రతిపాదనగా దీనిని ప్రతిపాదిస్తున్నానని శ్రీ కర్మ అన్నారు.

డిప్యూటీ స్పీకర్ దీనికికూడా అనుమతిని నిరాకరించారు.

దానితో శ్రీ కర్మకు ఒళ్ళుమండింది.

"ప్రధాని నెహ్రూపై ఒక కుట్ర జరుగుతూంది. ఈ ఎగ్జిబిషన్ అంటుకు ప్రతిబింబం. ఈ నెహ్రూ వ్యతిరేక కుట్రలో కొంతమంది మంత్రులుకూడా భాగస్వాములు. ఈ ఎగ్జిబిషన్‌కి ప్రారంభోత్సవం జేసింది ఒక మంత్రి. మరొక ఇద్దరుమంత్రులు దానికివిరాళా లిచ్చారు. అని శ్రీకర్మ తన నిరసనను ప్రకటించారు.

శ్రీ కర్మ ప్రసంగిస్తూ ఉండగానే సోషలిస్టు, జనసంఘం మొదలయిన పార్టీల సభ్యులు కొందరు అడ్డుతగిలి, ఆయన ప్రసంగానికి అనుమతి ఎక్కడదని పదాల్ చేయ జూశారంభించారు.

కమ్యూనిస్టు సభ్యులూ, ఇండిపెండెంట్ సభ్యులు, శ్రీ కర్మను బలపరుస్తూ ఎదురుపదాన్లు చేశారు.

ఆ స్థితిలో డిప్యూటీస్పీకర్, శ్రీ కర్మ ఇంకా ప్రసంగిస్తూ ఉండగానే, ఆయనను అభినందించారు. ఒక వారం రోజులు శాసనసభనుండి శ్రీ కర్మను సస్పెండ్ చేయాలని రెవిన్యూ మంత్రి శ్రీ హుకుమ్‌సింగ్ ప్రతిపాదించారు. సభ దానిని మూజువాణీ ఓటుతో ఆమోదించింది.

అది చెల్లదనీ, ఓటింగు తీసుకోవాలనీ ఒక ఇండిపెండెంట్ సభ్యుడు కోరాడు. డిప్యూటీ స్పీకర్ అందుకు అనుమతి నిరాకరించారు.

దీనికి నిరసనగా ఇండిపెండెంట్ సభ్యులు వాకౌట్ చేశారు.

ఆ తరువాత శాసనసభ గందరగోళం జరిగింది. డిప్యూటీ స్పీకర్ సమావేశాన్ని పదినిమిషాలుపాటు కాయిదా చేశారు.

ఆకాయిదా సమయంలో ఒకపోలీసు ఇన్‌స్పెక్టరూ, ఏడుగురు కానిస్టేబుళ్ళూ శాసనసభా మందిరంలోకి శ్రీ కర్మను పట్టుకుపోవాలనికి వచ్చారు. కాని, కొందరు సభ్యులు డిప్యూటీ స్పీకర్‌ని కలుసుకున్న ఫలితంగా, పోలీసులు ఉపసంహరించారు.

పదిహేను నిమిషాలుతరువాత డిప్యూటీ స్పీకర్ తిరిగి అధ్యక్షస్థానం కూర్చుని చూస్తున్నారు. కాని, కొందరు సభ్యులు డిప్యూటీ స్పీకర్‌ని కలుసుకున్న ఫలితంగా, పోలీసులు ఉపసంహరించారు.

పదిహేను నిమిషాలుతరువాత డిప్యూటీ స్పీకర్ తిరిగి అధ్యక్షస్థానం కూర్చుని చూస్తున్నారు. వెంటనే ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యుడు లేచి, ఎవరి ఉత్తరువుపై పోలీసులు వచ్చారని ప్రశ్నించారు.

అంతకుముందే, ప్రజాసోషలిస్టు గ్రూపు నాయకుడు అల్వర్‌సింగ్, ఈ సదుపన్యటనీని ప్రక్కదారి పట్టించేందుకుతేది శ్రీ కర్మపై సస్పెన్షన్ ఉత్తరువు రద్దు చేయాలనీ, సమావేశాలకు మంత్రి శ్రీమతి సుచేతా కృపలానీని ప్రసంగించేందుకు అనుమతించాలనీ కూడా కోరారు. డిప్యూటీ స్పీకర్, ఆమెను ప్రసంగించవలసిందిగా కోరారు. కాని సస్పెన్షన్ ఉత్తరువుపై నిర్ణయం చెప్పలేదు.

సస్పెన్షన్ ఉత్తరువుపై నిర్ణయం చెప్పండి, శ్రీమతి కృపలానీ ప్రసంగించడానికి వీలులేదని సోషలిస్టులూ, కమ్యూనిస్టులూ అధ్యక్షస్థానం తెలిపారు.

"ఎవరి ఉత్తరువులపై పోలీసులు వచ్చారో చెప్పండి" అని ప్రతిపక్ష నాయకుడు శ్రీ యాదవేంద్రదత్తదుబే తేలిపడిగాయి.

దానితో తిరిగి గందరగోళం జరుగుతుంది.

"నా ఉత్తరువుపైనే వచ్చారు. శ్రీ కర్మ నా ఆదేశాన్ని తెల్కచేయలేదు కాబట్టి అందుకు ఉత్తరు విచ్చాను"ని డిప్యూటీ స్పీకర్ అనారు.

"పోలీసులను పిలవకూడదన్న శాసన సభ నిర్ణయం ఉన్నదికదా" అని ఒక సోషలిస్టు సభ్యుడు అన్నారు.

ఈ గందరగోళంలో శ్రీమతి కృపలానీ, తమ ప్రసంగాన్ని మానుకొని సభలోంచి వెళ్ళిపోయింది.

డిప్యూటీ స్పీకర్ మరొకసారి సభను కాయిదా చేశారు.

పదినిమిషాల తరువాత తిరిగి సమావేశం కాగానే, శ్రీ కర్మను సభనుండి వెళ్ళిపోవలసిందిగా డిప్యూటీ స్పీకర్ ఆదేశించారు. కాని, తన సస్పెన్షన్ ఉత్తరువుపై ఓటింగు తీసుకోవలసిందిగా శ్రీ కర్మ పట్టుబట్టారు.

ఆ ఉత్తరువును రద్దుచేయడం గురించి తరువాత చూదుకోవచ్చునని, ఇప్పుడు సభనుండి వెళ్ళిపోవలసిందనీ డిప్యూటీ స్పీకర్ తిరిగి ఆదేశించారు.

దానిమీదట పాయింట్ ఆఫ్ ఆర్డర్ల వర్షం కురిసింది.

ఈ గందరగోళం సాగుతూండగా, మార్షలూ, సభామందిరం రక్షకులూ కట్టిన బలంతంగా శ్రీ కర్మను సభలోంచి తీసుకుపోయారు.

దానితో తిరిగి గందరగోళం జరుగుతుంది. శ్రీ కర్మను అలా చేసినందుకు నిరసనగా కమ్యూనిస్టులు వాకౌట్ చేశారు. ఆ తరువాత సోషలిస్టులూ, ప్రజా సోషలిస్టులూ కూడా వాకౌట్ చేశారు.

నెహ్రూను గట్టిగాబలపరచే వ్యక్తిని బయటికి బలవంతంగా నెట్టివేయడం చూచి తాము సహించలేమని ప్రకటిస్తూ, కొంతమంది కాంగ్రెస్ వారులు కూడా బయటికి వెళ్ళిపోయారు.

శ్రీమతి సుచేత ప్రకటన

లక్నో, మార్చి 2

నెహ్రూ వ్యతిరేక ప్రదర్శనశాలను ప్రారంభించిన ఉత్తరప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్‌మెంటుశాఖామంత్రి శ్రీమతి సుచేత కృపలాని తన వైఖరిని వివరించుకూ ఒకప్రకటన చేశారు.

అందులో యిలా వుంది:

"పురుషోత్తమదాస్ టాండన్ స్మారక సమితివారు ఏర్పాటు చేసినపార్లమెంటరీ ప్రదర్శనశాలను ప్రారంభించడంలేదనీ నన్ను కోరారు. రాజర్షి టాండన్ పట్ల నాకున్న గౌరవభావంతో అందుకు అంగీకరించాను. నేను ప్రారంభోత్సవం జరిపినప్పుడు ప్రదర్శనశాల ఏర్పాట్లు పూర్తిగా లేవు. ఇప్పుడువిదానాదాన్నదంగా తయారైన "మూత పోలు పు" అనే విభాగం అప్పటికి లేదు. ఆ విభాగంలో స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీని, ఆయన అనుచరులు నిర్వహించిన పాత్రను చక్కగా చిత్రించినట్లు నిన్నటికి తెలిసింది. ఇది నాకు చాలా బాధ కలిగించింది. వెంటనే ఆ ప్రదర్శనశాలలో నాకుల సంబంధాన్ని తదుపరుంటూ ఆమిటీకి నేను జాబు వ్రాశాను. ఆ విభాగంలో ప్రదర్శించిన విషయాలను నేను స్వయంగా చూడలేదు గనుక దాని విషయమై నేనేమీ చెప్పలేను.

కాంబోడియా మంత్రివర్గం రాజీనామా

పానోమ్‌పెన్, మార్చి 2

సరోదమ్ కాంబోడియా ప్రధానిగాగల కాంబోడియా మంత్రివర్గం రాజీనామా ఇచ్చినట్లు అధికార ప్రకటన వెలువడింది. రాజ్యాధిపతి సరోదమ్ సిహానూక్ ఈ రాజీనామాను అంగీకరించారని తెలుస్తోంది.

దక్షిణ కనరా కార్మిక నాయకుని విడుదల

మంగళూరు, మార్చి 2

దక్షిణ కనరా జిల్లా యూనియన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. మొయప్ప పెట్టిని ఫిబ్రవరి 26 నడి పెట్టినందుకు విడుదలచేశారు. ప్రభుత్వం ఈయనను నవంబరు 21వ తేదీన నిరోధక చట్టంక్రింద డిటైన్ చేసింది.

బడ్జెట్‌పై రాజ్యసభచర్చ సోమవారం ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 2

బడ్జెట్‌పై రాజ్యసభలో సాధారణ చర్చ సోమవారంనుండి ప్రారంభమవుతుంది.

సభలు- సమావేశాలు

హుజూర్‌నగర్ బ్లాక్‌లోని పొంగోడు గ్రామంలో ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు బ్లాక్ కమ్యూనిస్టుపార్టీ సభ్యులసమావేశం, రాత్రిబహిరంగసభ జరుగుతుంది. ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి హాజరవుతారు. అదేరాత్రి జానారాయణపురంలో బహిరంగసభ జరుగుతుంది. సభలో శ్రీయుతులు రాజశేఖరరెడ్డి, డా॥ రాజబహదూర్ గౌడ్, అరుట్ల రామచంద్రారెడ్డి, కె. రామచంద్రారెడ్డి గార్లు ఉపన్యసిస్తారు.

* * *

మోగోడు జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సమావేశం ఏలూరులో పార్టీ ఆఫీసులో మార్చినెల 10, 11, 12 తేదీలలో జరుగుతుంది. సమావేశం 10వ తేదీ పగలు 3 గంటలకు ప్రారంభమవుతుంది.

* * *

కైకలూరు, గుడివాడ, ఏలూరు తాలూకాల సంయుక్త సర్వసేవక సమావేశం కైకలూరులో మార్చి 8వ తేదీన జరిగే టాకీసులో 11 గంటలకు జరుగుతుందని కన్వీనర్ శ్రీ యలమంచిలి భాస్కరరావు తెల్పుతున్నారు.

నీలివార్తలు నమ్మి మోసపోవద్దని యథాతథంగా తమ వ్యాపారాన్ని కొనసాగించుకో వచ్చునని ఆ ప్రకటనలో కోరారు

ఎవరైనా ఇటువంటి భయంకోళ్ళ మాటలు కల్గించే నీలివార్తలను ప్రచారంచేస్తే వారిని కనుగొన్నట్లయితే వెంటనే ప్రభుత్వానికి తెలియపరచవలసిందిగా కూడా ఆ విజ్ఞప్తిలో ఉంది.

అధిక పన్నులకు మొరార్జీ సమర్థన

జలంధర్, మార్చి 2

రక్షణ పాటవాన్ని పెంచే నిమిత్తం ఈ సంవత్సరం విధించిన అధిక పన్నులను ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయి నేడు సమర్థించారు.

నిత్య జీవితావసర వస్తువులమీద పన్నులు తగ్గించవలసిన భారం పర్యాలమీద అధికంగా పన్నులు విధించడానికి కృషి జరిగిందనీ, అయినా అధికపన్నులు తప్పలేదనీ అన్నారు.

ఏప్రైపు దురాక్రమణ జరిగినా ఎదుర్కోవడానికి ప్రజలు పన్నుల్లో కాలాలని ఆయన కోరారు.

రక్షణనిధి కరువులు చేసేటప్పుడు అధికాదాయం ప్రజలను ఒత్తిడి పెట్టడం తగదని విమర్శించారు. అటువంటి పనులు జరగేటట్లయితే ప్రజల ఉత్సాహం సడలిపోతుందనీ, ప్రజలు నిర్వీర్యులు అవుతారని అన్నారు. ప్రజలు అధిక పన్నులకు గురించి ఆలోచించేటప్పుడు దేశానికి ఏర్పడ్డ విపత్తును దృష్టిలో ఉంచుకోవలసిందిగా ఆయన కోరారు.

కాను ఉదయం 7 లలో నుండి తిరిగి పర్యటన తన యెదుట స్వర్ణకారులచేసిన నల్లతాండాల ప్రదర్శనను ప్రస్తావించి వారు తమ ఆందోళనను విరమించాలని కోరారు. వారిసమస్యా పరిష్కారానికి కృషి జేయగలమని అన్నారు.

దేశంలోకి దొంగబంగారం రాకుండా అరికట్టడానికి బంగారు కంట్రోలు అమలు పరచటమే మార్గమన్నారు.

కాంబోడియా మంత్రి వర్గం రాజీనామా

పానోమ్‌పెన్, మార్చి 2

సరోదమ్ కాంబోడియా ప్రధానిగాగల కాంబోడియా మంత్రివర్గం రాజీనామా ఇచ్చినట్లు అధికార ప్రకటన వెలువడింది. రాజ్యాధిపతి సరోదమ్ సిహానూక్ ఈ రాజీనామాను అంగీకరించార

రేడియో

మంగళవారం, మార్చి 5
శక 1884, ఫాల్గుణ 14

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాత్; 6-35 ప్రసార వివరణ; 6-40 ఆం. వా., 6-45 భక్తిరంజని: పదాలవి బ్రహ్మేంద్ర కీర్తనలు, 6-55 మూకపంచశతి; 7-00 తె. వా; 7-15 వార్తలు; 7-20 వేళధర్తగేయాలు; 7-30 వి. వి. కవిమర్మ, 8-00 ఆం. వా; 8-15 వీణ, 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 ఉపాధ్యాయులకు; 11-40 ఉపాధ్యాయులకు, 12-10 భారతకథ - వైజయంతీ పరిణయం (రూపకం); 12-30 కార్మికులకు; 1-00 తేనీటి విరామం, 1-30 గీతమంజరి; 1-40 వీణ. వా, 1-50 తె. వా, 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి; 7-00 తె. వా, 7-15 గ్రామస్థులకు, 7-30 సాహిత్యవనిని, 7-45 రేడియో వార్తావాహిని; 8-00 పాంచజన్య; 8-30 కల్పలత-శ్రోతలు కోరిన పాటలు; 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం. వా; 9-15 రూపకం (ఆంగ్లం), 9-30 విశ్వవిద్యాలయాలకు; 10-00 మహాధిక్షర్ (హాస్యకథ): మువపాక సుబ్బేశ్వరరావు; 10-30 ఆం. వా; 10-35 హాస్యకథ; 11-00 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-40 ఆం. వా, 6-45 భక్తిరంజని; 6-55 మూకపంచశతి; 7-00 తె. వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 హిందూస్థానీ సంగీత శిక్షణ; 7-30 సుగం సంగీత్, 7-45 భజన్, 8-00 ఆం. వా; 8-15 వి. వలె, 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 ఉపాధ్యాయులకు, 12-10 ఉపాధ్యాయులకు (ఉర్దూ), 12-30 కార్మికులకు, 1-00 తేనీటి; 1-30 వాద్యగోష్ఠి; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హై. వి. వలె, 2-10 ఉ. వా; 2-20 హై. వి. వలె, 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా; 6-20 సుగంసంగీత్; 6-30 నగరవాణి, 7-00 తె. వా, 7-15 కన్నడ శ్రోతలకు; 7-30 ఉ. వా. 7-45 రేడియో వార్తావాహిని, 8-00 శ్రోతల కోరిన పాటలు, 8-30 పాశాల పాపితీదేవి; 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం. వా, 9-15 ఆంగ్లమున; 9-30 ఆంగ్లమున; 10-00 హాస్యకథ, 10-30 ఆం. వా; 10-35 హాస్యకథ; 11-00 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - బి

39.42 మీ (8555 కిలోసై.)

ఉదయం: 6-30 హై. ఎ. వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హై. ఎ. వలె; 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11-40 హై. ఎ. వలె, 12-10 వేణువు, 12-30 హై. ఎ. వలె, 2-00 వాతావరణ సూచనలు పాశాల పాపితీదేవి, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలో సైం.)

సాయంత్రం: 6-0 హై. ఎ. వలె, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి; 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సాహిత్యవనిని, 7-45 హై. ఎ. వలె; 11-00 ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసైం)
60.98 మీ (4920 కిలోసైం.)

ఉదయం 6-45 మంగళగానం; 7-00 తె. వా; 7-15 సంగీతమంజరి, 7-30 లెయిది మరియాళి; 8-00 ఆం. వా; 8-15 ప్రసార సమాప్తి.

49.80 మీ (6035 కిలోసై)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు, 12-30 మ. ఎ. వలె; 1-00 కదంబం, 1-15 వాద్యగోష్ఠి; 1-30 ఆం. వా, 1-40 గీతమంజరి, 1-50 తె. వా, 2-00 మధురగీతం, 2-10 మ. ఎ. వలె, 2-40 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 ఆంగ్లమున వార్తలు; 6-05 ప్రాంతీయ లెయిదిగళ్; 6-30 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ (తమిళం); 6-35 ఎస్. జయలక్ష్మి; 7-00 తె. వా; 7-15 గోటువాద్యం, 7-30 ప్రసంగం; 7-45 మ. ఎ. వలె, 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా, 9-15 ఆంగ్లమున; 9-30 ఆంగ్లమున; 10-00 మ. ఎ. వలె, 10-30 ఆం. వా; 10-35 ప్రసార సమాప్తి.

అమ్మాన్, మార్చి 2

వాల్లు మిగ్ విమానాలు, బాంబర్లు పాలీ అలేబియా మీద వాయువుల వేసినట్టు పాలీ అలేబియా మెట్కా రేడియో నేడు తెలియజేసింది. ఒక తుపాకీ విమానాన్ని పాలీ అలేబియా కాల్చి పారేశాడు.

ఈ వారం ధరల సమీక్ష

విజయవాడ, మార్చి 1

ధరల సమీక్ష: (ఒక క్వింటాల్ అనగా 100 కి లో గ్రాములు లేదా 220½ పౌన్లు).

వాతావరణ సమీక్ష: ఈ వారం వాన లేదు.

1. మార్కెటు దిగుమతులు: బందరు మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 22,417 క్వింటాల్స్ బియ్యంలో ఈ వారం 6,140 క్వింటాల్స్ బియ్యం ఖర్చు కాగా వారాంతమునకు 16,271 క్వింటాల్స్ బియ్యం మిగిలి యున్నవి.

తెనాలి మార్కెట్టుకు క్రిందటివారపు నిల్వలు ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 12,176 క్వింటాల్ బియ్యంలో ఈ వారం 2,105 క్వింటాల్స్ బియ్యం ఖర్చుకాగా వారాంతమునకు 10,071 క్వింటాల్స్ బియ్యం మిగిలియున్నవి.

3. నెల్లూరు మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు ఈవారపు దిగుమతులతో సహా ఉన్న 12,600 క్వింటాల్స్ బియ్యంలో ఈ వారం 7,000 క్వింటాల్స్ బియ్యం ఖర్చుకాగా వారాంతమునకు 5,600 క్వింటాల్స్ బియ్యం మిగిలియున్నవి.

4. విజయవాడ మార్కెట్టుకు క్రిందటి వారపు, నిల్వలు ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 63,900 క్వింటాల్స్ బియ్యం, 15,350 క్వింటాల్స్ కందులు, 17,930 క్వింటాల్స్ మినుములు, 16,570 క్వింటాల్స్ పెసలు, 8005 క్వింటాల్స్ శనగలలో ఈ వారం 38,000 క్వింటాల్స్ బియ్యం, 1750 క్వింటాల్స్ కందులు, 2500 క్వింటాల్స్ మినుములు, 1850 క్వింటాల్స్ పెసలు, 820 క్వింటాల్స్ శనగలు ఖర్చుకాగా వారాంతమునకు 25,900 క్వింటాల్స్ బియ్యం, 13,600 క్వింటాల్స్ కందులు, 15,630 క్వింటాల్స్ మినుములు, 14,720 క్వింటాల్స్ పెసలు, 7235 క్వింటాల్స్ శనగలు మిగిలియున్నవి.

5. విజయనగరం మార్కెట్టుకు క్రిందటివారపు నిల్వలు, ఈవారపు దిగుమతులతో సహా ఉన్న 1800 క్వింటాల్స్ మినుములు, 750 క్వింటాల్స్ పెసలు, 800 క్వింటాల్స్ చేరుశనగ కాయలలో ఈవారం 450 క్వింటాల్స్ మినుములు 400 క్వింటాల్స్ పెసలు, 700 క్వింటాల్స్ వేరుశనగపప్పు ఖర్చుకాగా వారాంతమునకు 1350 క్వింటాల్స్ మినుములు, 350 క్వింటాల్స్ పెసలు, 100 క్వింటాల్స్ చేరుశనగపప్పు మిగిలియున్నవి.

6. కొంకటగిరి మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు, ఈవారపు దిగుమతులతో సహా ఉన్న 2636 క్వింటాల్స్ నిమ్మపండ్లలో యీ వారం 2600 క్వింటాల్స్ నిమ్మపండ్లు ఖర్చుకాగా వారాంతమునకు 36 క్వింటాల్స్ నిమ్మపండ్లు మిగిలి యున్నవి.

7. జంగారెడ్డిగూడెం మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు, ఈవారపు దిగుమతులతో సహా ఉన్న 2331 క్వింటాల్స్ పుగాకు, 1070 క్వింటాల్స్ ఉలవలు, 167 క్వింటాల్స్ చింతపండు, 41 క్వింటాల్స్ కుంకళ్ళలో ఈవారం 810 క్వింటాల్స్ పుగాకు, 1080 క్వింటాల్స్ ఉలవలు, 105 క్వింటాల్స్ చింతపండు, 20 క్వింటాల్స్ కుంకుళ్ళు, ఖర్చుకాగా వారాంతమునకు 2021 క్వింటాల్స్ పుగాకు, 40 క్వింటాల్స్ ఉలవలు, 62 క్వింటాల్స్ చింతపండు, 21 క్వింటాల్స్ కుంకుళ్ళు మిగిలియున్నవి.

8. గుంటూరు మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 9314 క్వింటాల్స్ బియ్యం, 8652 క్వింటాల్స్ శనగలు, 6400 క్వింటాల్స్ మిర్చి, 1180 క్వింటాల్స్ పెసర్లు, 607 క్వింటాల్స్ చేరుశనగ కాయలు, 8160 క్వింటాల్స్ పుగాకులలో ఈవారం 1860 క్వింటాల్స్ బియ్యం, 840 క్వింటాల్స్ శనగలు, 5200 క్వింటాల్స్ మిర్చి, 670 క్వింటాల్స్ పెసర్లు, 420 క్వింటాల్స్ చేరుశనగ పప్పు, 8760 క్వింటాల్స్ పుగాకు ఖర్చుకాగా, వారాంతమునకు 7514 క్వింటాల్స్ బియ్యం, 2883 క్వింటాల్స్ శనగలు, 1200 క్వింటాల్స్ మిర్చి, 510 క్వింటాల్స్ పెసర్లు, 187 క్వింటాల్స్ చేరుశనగ పప్పు మిగిలియున్నవి.

వెంకటగిరి మార్కెట్టులో నిమ్మపండ్ల ధరలు: మొదటి రకం: రు 29, రెండవరకం రు 23, మూడవరకం రు19.

జంగారెడ్డిగూడెం మార్కెట్టులో ధరలు: పుగాకు రు 896, ఉలవలు రు 33, చింతపండు రు 75 (రు 1 తగ్గినది) కుంకుళ్ళు రు 69 (రు 1 తగ్గినది.)

ధరల సమీక్ష ధాన్యం మొదటిరకం: విజయవాడలో వంబర్లు రు2-17 తగ్గినది.

మిల్లుబియ్యం: మొదటిరకం: విజయవాడలో నంబర్లు 1-00, తాడేపల్లిగూడెంలో పన్నక్రిన్న కాటాలు రు 2-70 పెరిగినది. పార్వతీపురం పన్నాలు రు. 1-00 తగ్గినది. రెండవరకం. విజయవాడలో రు.2-00, తెనాలిలో రు.2-68 చిత్తూరులో తెనాలి రకం రు. 1-86 పెరిగినది.

కారు: మొదటిరకం: విజయనగరంలో రు. 1-84 తగ్గినది. రెండవరకం: విజయనగరంలో రు. 1-68 తగ్గినది. మూడవరకం: విజయనగరంలో రు.1-82 తగ్గినది.

చేరుశనగ - కాయలు: తెనాలిలో రు 2-30 పెరిగినది. పప్పు: అనంతపురంలో రు 2-50, విజయనగరంలో రు 1-88 పెరిగినది. నూనె: గుంటూరులో రు 2-00 నందాలలో రు 1-20, విజయనగరంలో రు 4-44 పెరిగినది.

అపరాలు: కందులు: గుంటూరులో 1-00, పార్వతీపురంలో 1-07 తగ్గినది. మినుములు: గుంటూరులో 4-00, పార్వతీపురంలో 2-12 తగ్గినది. పెసలు: గుంటూరులో 4-00 పెరిగినది. రాజమండ్రిలో రు 1-00 విశాఖపట్నంలో రు 2-27 తగ్గినది. శనగలు పార్వతీపురంలో రు 1-08 తగ్గినది.

పసుపు గొడ్డులు: కడపలో రు 4-00 తగ్గినది.

దుంపలు: కడపలో రు 5-00 పెరిగినది. దుగ్గిరాలలో రు 14-50 తగ్గినది.

కాయగూరలు: దుగ్గిరాలలో 12-50 తగ్గినది.

చేపలు: మొదటిరకం అనకాపల్లిలో రు 2-60 పెరిగినది. చిత్తూరులో రు1-34 తగ్గినది. మూడవరకం చిత్తూరులో రు 1-01 తగ్గినది.

నిమ్మపండ్లు: విజయవాడలో రు 2-00 పెరిగినది.

పత్తి: ఆదోనిలో లక్ష్మీరకం 2-00 తగ్గినది.

ఉల్లిపాయలు: బళ్ళారి తాడేపల్లిగూడెంలో 6 రు. తగ్గినది. నాటు కడపలైగూడెంలో రు. 2-00 తగ్గినది.

జొన్నలు: నంద్యాలలో రు. 2-00 తగ్గినది.

మిర్చి జి 2-1 కరకం గుంటూరులో రు. 10-00 తగ్గినది. జి-2 కరకం రు. 20 తగ్గినది. దేశవాళి కడపలో రు. 4-66 తగ్గినది.

కొబ్బరికాయలు: విజయవాడలో రు. 5 పెరిగినది, పాతవి: బొబ్బిల్లిలో రు. 5, విజయవాడలో రు. 5 పెరిగినది.

పచ్చిమిర్చి లావు: విజయవాడలో రు. 1, ఏలూరులో రు. 4 పెరిగినది, సన్నం: ఏలూరులో రు. 8 పెరిగినది.

బెల్లంపల్లి గనుల్లో ప్రమాదాలు

విచారణ జరిపించాలని శ్రీ గంగారాం విజ్ఞప్తి

బెల్లంపల్లి, మార్చి 2

ఇటీవలి కాలంలో బెల్లంపల్లి, మందమర్రి గనుల్లో ప్రమాదాలు హెచ్చుతుండటంపట్ల తమ తీవ్ర ఆందోళన ప్రకటిస్తూ కార్మిక నాయకులు శ్రీ గంగారాం, గనుల ఛీఫ్ ఇన్స్పెక్టర్‌కు వివరించి విచారణ జరిపించాలని కోరుతూ టెలిగ్రామ్ విజ్ఞప్తిని అందజేశారు.

ఫిబ్రవరి 8 వ తారీఖులో బడిశెల గట్టు అనే పాట్ పైరకు, ఫిబ్రవరి 26 న జాడి లింగయ్య అనే ఫిట్టరు మార్డన్ పిట్ గనిలోనూ, మార్చి ఒకటవ తేదీన కొర్రి నర్సయ్య అనే ఈ కలప కార్మికుడు రెండవ నెంబరు బావిలోనూ, ప్రమాదాలకు లోనై మరణించిన విషయాన్ని శ్రీ గంగారాం యీవిజ్ఞప్తిలో పేర్కొన్నారు.

ఖమ్మం జిల్లాలో వరి పంట నష్టం

జిల్లా కలెక్టర్ ప్రకటన

ధరలు పడిపోకుండా నిలబెట్టడానికి ధాన్య సేకరణ జరుపుతామని వెల్లడి

కొత్తగూడెం, మార్చి 2

వరిపంట నష్టపడటం కారణంగా, ఖమ్మం జిల్లాలో మొత్తం పైన పంటల పరిస్థితి సంతృప్తికరంగా లేదని, జిల్లాకలెక్టర్ శ్రీ యం ఎ వయీద్ నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

వరిపంట దెబ్బ తిన్నా, జొన్న, అపరాల పంట బాగా వేస్తుందని ఆయన తెలియజేశారు.

రిజర్వు బ్యాంకు తలపెట్టిన పర్యటనల వల్లను, బ్యాంకుల నుండి బంగారం తాకట్టుతో అప్పులు సంపాదించే అవకాశం లోపించడంవల్లనూ, ధాన్యానికి, ఇతర వ్యవసాయ వస్తువులకు గిరాకీ మందగించింది. అయినా, ధాన్య సేకరణ ద్వారా ధరలు పడిపోకుండా ఇర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తలపెట్టిందని శ్రీ వయీద్ అన్నారు.

ఖమ్మంజిల్లాలో పన్నుల వసూళ్లు సంతృప్తికరంగా వున్నప్పటికీ, జిల్లా ప్రజల రక్షణనిధికి రు 18.45 లక్షలు విరాళ మిచ్చారని కలెక్టర్ వివరించారు.

కేరళ తదితర ప్రాంతాలకు ధాన్యం ఎగుమతి చేసేటందుకు, కర్తకులకు బ్యాంకర్లు సరిగా అందుబాటు కావడం లేదనీ, గత సంవత్సరం యిదే జిల్లాలో ఒకటిన్నర మాసాల్లోనూ 450 వ్యాగన్లు లభ్యం కాగా యీ యేడు 50 కి మించ లేదన్నారు.

భారత రాష్ట్రపతి అమెరికా పర్యటన

న్యూఢిల్లీ, మార్చి 2

భారత రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ యీ సంవత్సరం అమెరికాలో పర్యటిస్తారని యిక్కడ అనుకుంటున్నారు.

ఇంతవరకు అయిన పర్యటన కార్యక్రమం ఖచ్చితంగా నిర్ణయం కాకపోయినా జూలైమాసంలో ఆయన అమెరికా కళ్ళాలరని వూహిస్తున్నారు.

అమెరికా అధ్యక్షులు కెన్నెడీ రాష్ట్రపతిని తమదేశానికి ఆహ్వానించారు. అమెరికా కళ్ళాయందుగా మే మాసంలోనే ఆయన, బ్రిటన్, ఆస్ట్రియా దేశాలను సందర్శిస్తారు.

బొమ్మిరెడ్డిపల్లె హరిజనులపై అక్రమాలు

కనిగిరి, మార్చి 1

బొమ్మిరెడ్డిపల్లె హరిజనులపై రెవిన్యూ, పోలీసు అధికారులు చేస్తున్న అన్యాయాలను ఖండిస్తూ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ ఎస్. పాపిరెడ్డి ఇల్లా ప్రకటిస్తున్నారు:

నెల్లూరుజిల్లా కనిగిరితాలూకా బొమ్మిరెడ్డిపల్లె మజరా కాగితాపి పల్లె హరిజనులు ఆ గ్రామములోని శివాయి జన భూమి కి పట్టాలకొరకు దాఖలు చేసుకున్నారు. ఇదివరకు వున్న తహసిల్దారు పట్టాభూమి కలిగిన రైతులకే అధనపు యిచినందున హరిజనులు ఆ పైఅధికారులకు విన్నవించుకొన్నారు. కందుకూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు పట్టాను రద్దుచేస్తూ, హరిజనులకు పట్టాయివ్వమని ఉత్తరువు చేశారు. ఆ రైతు ధనికుడైనందున హరిజనులను కాకాకష్టాలు పెట్టదలచినే ఉద్దేశముతో అతనిపై క్రిమినల్ కేసులు పెట్టారు. అవి కొట్టివేయబడినవి.

కనిగిరి తాసిల్దార్ తదనంతరం అనుమతితో హరిజనులు భూమి దున్నకొనుటకు పోగా ఫిబ్రవరి 18 వ తేదీన రైతులు దౌర్జన్యముగా హరిజనులపైబడ్డారు. వారిని తప్పించటానికి పోయిన యింకొక రైతు గుజ్జుల వెంకటప్పయ్యను కత్తితో పొడిచారు హరిజనులపై దౌర్జన్యం చేయుటయే గాక ఆ భూమిలో ప్రవేశించితే అరెస్టుచేస్తామని సబ్‌యిన్‌స్పెక్టరు కూడ బెదిరించుచున్నారు. దౌర్జన్యానికి లోనైనవారు యిచ్చిన పోలీసు రిపోర్టులను పైతం సబిన్‌స్పెక్టరు తారుమారుచేసి 144 సెక్షన్ సెషన్సు చేశారు.

అందువలన హరిజనులకు న్యాయము కలుగజేయవలయునని 144 సెక్షన్ రద్దు పరచి, హరిజనులు దున్నుకోవడానికి పోలీసు రక్షణ, యిప్పించవలయునని ప్రభుత్వమునకోరుచున్నాము."

చైనా-పాక్ సంధిపై అమెరికా పత్రిక వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 2

చైనాతో త్వరగా సరిహద్దు ఒడంబడికను చేసుకోవడానికి పాకిస్తాన్ జరిపిన ప్రయత్నం "మూరాలోచనతో" చేసిన పనికాదని నేడు "న్యూయార్క్ టైమ్స్" పత్రిక తన సంపాదకీయంలో వ్యాఖ్యానించింది.

బడ్జెట్ పైచర్చ

(1 వ పేజీ తరువాయి)

తున్నాయి. ప్రజోల్బణం పెరుగుతోంది, సామాన్య ప్రజల ఆర్థిక ఇబ్బందులు ఇబ్బడిముబ్బడౌతున్నాయి అంచేత మనం ఏదిశగా పయనిస్తున్నామో అర్థం కావటంలేదు.

బ్యాంకుల జాతీయం

సరిహద్దుల్లో చైనా దురాక్రమణవల్ల అత్యవసర పరిస్థితి ఏర్పడ్డ విషయంగాని, దేశాన్ని రక్షించుకోవలసిన విషయంగాని వాస్తవమే అయితే అందుకవసరమైన అదనపు సొమ్ము సేకరించడానికి మార్గాంతరాలేమిటో ఆలోచించాలిగదా? బ్యాంకు విషయం మాడండి: అక్కడ ప్రభుత్వం బ్యాంకులన్నింటినీ జాతీయం చేసివేసింది. మన ప్రభుత్వం కూడా అలా ఎందుకు చేయలేదు? అందువల్ల మనకు చాలినంత డబ్బు తప్పకుండా సమకూరుతుంది గదా?

మనం అప్పుడప్పుడూ సోషలిస్టు సమాజానిర్మాణంగురించి మాట్లాడుతూ వుంటాం. అయినప్పుడు మన ప్రభుత్వం అలాంటి జాతీయకరణ విధానాలను గురించి ఎందుకని ఆలోచించదు? ప్రభుత్వం అసమర్థతవల్లా? లేక మమ్ము శేకనా? అలాగే ప్రతిపక్షమేగాక, ప్రభుత్వపార్టీ సభ్యులుకూడా మద్యపాన నిషేధాన్ని రద్దు చేయాలని బహిరంగపూర్వకంగా ప్రభుత్వానికి విజ్ఞాపనపత్రం సమర్పించారు. అయినప్పుడు తడందుగ మరి మద్యపాన నిషేధాన్ని ఎందుకు రద్దు చేయరు?

మద్యపాన నిషేధం రద్దుచేయండి

ఈ మద్యపాన నిషేధ వ్యవహారమంతా ఒక తరంగం. అకస్మాత్తుగా పల్లె ప్రాంతంలో కాపుసారాకోసం బెల్లం అమ్మకం జరుగుతోంది. ఒకప్పుడు బెల్లం వ్యాపారికి, కాపుసారా కాసే వ్యక్తికి మధ్య తగాదా వస్తే, అతగాడు ప్రాహిబిషన్ ఆఫీసుకెక్కింది. అక్కడ ఇద్దరి మధ్య గట్టి ఒప్పందం కుదిరినమీదట అతగాడు పరిష్కారమయ్యింది.

మద్యపాన నిషేధాన్ని రద్దు చేయడంతోపాటు, జమీందార్లకు పన్ను పరిహారంక్రింద ఇవ్వడానికి ఈ యేడు బడ్జెటులో కేటాయించిన రు 1.40 కోట్లను ఆపుచేయండి. లేదా జాతీయ బాండ్ల రూపంలో కన్నా ముట్టజెప్పండి.

అలాగే పరిపాలనా వ్యయ కోతల కోసం రాతకు ఖర్చు పెట్టడం తగ్గించుకొండి. రెవెన్యూబోర్డును రద్దుచేయండి. బోర్డులమీద మార్కెమే కన్పించే మూడు గానుగ పథకాలవంటి పథకాల కోసం డబ్బు కేటాయించడం మాని, ఆపథకాలను రద్దుచేయండి.

ఇరిగేషన్ కాలువల ఏకీకరణ

అటు పిమ్మట ఆయన నిర్వర్తిస్తున్న పి. డబ్ల్యు. డి, మైనర్ ఇరిగేషన్ కాలువ విషయం ప్రస్తావించి, వీటిలో ఇరిగేషన్ కని, మైనర్ ఇరిగేషన్ కని, ప్రాజెక్టులకని ఇలా ఇంకెన్నో శాఖలేర్పడి కాలువలు వేస్తేయుగా అనేకమంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఇంకా తదితర సిబ్బంది అవసరం కాగావుందని. అంచేత ఈకాలువలన్నిటినీ కలిపివేసి సిబ్బందిని తగ్గించి నట్లయితే కొంత సొమ్ము పొదుపు చేయవచ్చని ఆయన సూచించారు.

అనంతరం శ్రీ గోవిందరావు విశాఖ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ పథకాల కోసం తాము జరుపుకున్న ఆందోళన విషయం ప్రస్తావించి, గత సంవత్సరం ఈ పద్దు కింద రు 470 లక్షలు కేటాయించబడగా, ఈ యేడు రు 417 లక్షలకు తగ్గి చారని చెప్పారు. అయితే ఈ తగ్గింపుకు వ్యతిరేకంగా విపరీతంగా ఆందోళన జరపగా, ఈ మొత్తాన్ని తిరిగి పెంచారు. అయితే ఏం లాభం? పెంచిన మొత్తాన్ని జనవరిలో మంజూరుచేశారు. దాన్ని మార్చిలోపుగా ఖర్చుచేయాల్సి వుంది. అంచేత ఆదరా బాదరాగా ఖర్చుచేసేందువల్ల జరిగే భవితం ఎలా వుంటుందో తేలిగ్గా ఊహించవచ్చు. ఏదేమైనా విశాఖజిల్లాకు మైనర్ ఇరిగేషన్ పథకాలకోసం కనీసం కోటి రూపాయలైనా కేటాయించాలి" అన్నారు శ్రీ గోవిందరావు.

అటు పిమ్మట ఆయన విశాఖ జిల్లా వరద ప్రమాదానికి బాగా గురయ్యిందనీ, పాలుగైడు కందల గ్రామాలకు కిస్తు రెమిషన్ యివ్వాలని జిల్లా కలెక్టరు సిఫార్సు చేశారని, ప్రభుత్వం ఈ సమస్యపై ఇంకా నిర్ణయం తీసుకోకపోయినందే, రెవెన్యూ అధికారులు గ్రామాల్లో తరచుగా కాళ్ళజోడు ఉపయోగిస్తూ, గోళ్ళూడగొట్టి జులుం చేసి కిస్తు వసూళ్ళు చేస్తున్నారని చెప్పారు.

కాటల ప్రక్కన స్థల్లాల్లో గుడిసెలు వేసుకొని బ్రతుకుతున్నవారిపై రు. 2 నుంచి రు. 5 దాకా ఆక్రమణ పెనాల్టీలు విధిస్తున్నారనీ, తనవద్దకొస్తే కంటనీరే ఆపుచేయాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్న విషయాల్లోకూడా ప్రజల్ని ఎందుకు బాధ పెడతారో అర్థంకాదని ఆయన అన్నారు.

పిమ్మట ఆయన ఆస్పత్రులు, పంచాయతీ ఆఫీసులు, సబ్ రిజిస్ట్రారు ఆఫీసులు విద్యా సంస్థలు ఇంకా ఇలాగే ప్రభుత్వశాఖ లన్నింటిలోనూ అనీతి విచ్చలవిడిగా పెచరిల్లిందని, ఈ అంశం ఒక్కటే బడ్జెట్‌లో చేర్చాలనబడ లేదని తెలియజేశారు.

శ్రీ వావిలాల విమర్శ

ఆంధ్రప్రజల ప్రయోజనాలే భారత దేశ ప్రయోజనాలనీ, ఆంధ్రుల భాగ్యసంపద దేశసంపదగానూ యెంచే ఆంధ్రులకు దురదృష్టవశాత్తు మొదటఆంధ్రరాష్ట్రం తదుపరి విశాలాంధ్ర నిర్మాణానికి వ్యతిరేకంగా నిల్చినవారే అధికార పదవుల్లో ఉన్నందువల్ల, రాష్ట్రవిభజనవ్యక్తుల నిరాశజనకంగా తయారైందని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అతి నిశితంగా విమర్శించారు.

ఆంధ్ర దేశానికి విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు అవసరమై యుండగా, రాష్ట్రంలో కేంద్ర అధికార పదవుల కోసం కృషి జరుగుతోందనీ, అధికార పదవిని అంటిపెట్టుకొని ఉండాలనే పరిశ్రమ ఒక్కటే తమకు కనబడుతున్న పరిశ్రమయని ఆయన విమర్శించారు.

శ్రీ త్రివేది ప్రణాళికా సంఘంలో ఉండి, మరరాష్ట్రానికి రావలసిన ప్రాజెక్టుల విషయంలో అన్యాయములకు కారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల విద్యాపరం యారగొని రాష్ట్రావసరాల విషయంలో కేంద్రం అనుసరిస్తున్న వైఖరి, తదితర వాస్తవిక విషయాలను ప్రజల ముందుంచాలని శ్రీ వావిలాల డిమాండ్ చేశారు. అవసర విషయాలలో ప్రభుత్వంపోరాడుతున్నా, మనకన్యాయం జరుగుతున్న సందర్భంలో ఎదిరించడానికి బిడులకాతీపడుతోందని ఆయన పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఆదాయంలో 17.29 శాతం పరిపాలనా వ్యయంక్రింద ఖర్చుపెడుతుండగా, రాష్ట్ర ప్రభుత్వం 33.60 శాతం ఖర్చుపెడుతోందని ఆయన వివరించారు. ఆర్థికశాఖలో ఉన్న సిబ్బందిలో బాల్దవంతు తగ్గించాలని సూచించారు.

రాష్ట్రపాలనాపరమైన ప్రభుత్వానికి కాస్త విశ్వాసం లేదని, ఆర్థికశాఖలో మూడు సంవత్సరాలుగా ఉద్యోగులను క్రమబద్ధం చేయటం జరగలేదని, ప్రభుత్వాధికారం ఎవరు చెలాయిస్తున్నారో తెలుసుకొనటం కష్టంగా ఉందని ఆయన విమర్శించారు.

అత్యవసర పరిస్థితిని ప్రభుత్వం తన పార్టీప్రయోజనాలు సాధించుకోడానికి ఉపయోగించుకొంటున్నదని, గుంటూరు జిల్లా పరిషత్తు అధ్యక్షపదవికి కండవల్ల పర్యాయం జరిగిన ఎన్నిక సందర్భంగా, పరిషత్తు సభ్యులు వలుగురిని అరెస్టు చారెట్లుండి వారు ఎన్నికలో పాల్గొనడానికి అవకాశం లేకపోయినా, ఈ ఎన్నికను జరిపించారని శ్రీ వావిలాల విమర్శించారు.

రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ నగరాభివృద్ధికి నిధులు కేటాయించనందుకు శ్రీమతి కమలినీదేవి (కాంగ్రెస్) విచారం ప్రకటించారు.



శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య

శ్రీ కె. వి. నారాయణరెడ్డి

యు. డి. యఫ్. కాయకూడు శ్రీ కె. వి. నారాయణ రెడ్డి ప్రసంగిస్తూ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఆర్థిక పరిస్థితులమధ్య అసమానత పెరుగుతున్నదని, మద్రాసు రాష్ట్రంలాగా మన రాష్ట్రంలోనూ ప్రాజెక్టుల నివేదికలు తయారు చేసుకోవాలని చెప్పారు.

బడ్జెట్ సంబంధ క్రమంగా తయారయ్యిందని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కృష్ణం రాజబహదూర్ పేర్కొన్నారు. 1600 మంది ఉపాధ్యాయులు రిటైరయి పెంషనుకు అనర్హులయినారని, నిర్వంధ ప్రాథమిక విద్యా విధానానికి ఏ పరిస్థితుల్లోను విఘాతం కలగనీయరాదని ఆయన సలహా యిచ్చారు. ఆంధ్రలో నీటి పారుదల పథకాలు, పరిశ్రమల యోగ్యాటువిషయంలో కేంద్ర ప్రభుత్వం వైఖరి సంతృప్తికరంగా లేదని ఆయన వివరించారు.

శ్రీ వి. రామచంద్రరావు (స్వతంత్ర) మాట్లాడుతూ, ఈబడ్జెట్ ప్రతిపాదనలో సామాన్య మధ్యతరగతి కాక, కనీసం గాంధేయ ఆర్థిక మార్గాలు కూడా మృగ్యమయ్యాయని అన్నారు.

ఇరిగేషన్ పద్దు కింద గత సంవత్సరం కంటె కూడా తక్కువ మొత్తం కేటాయించబడిందని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. లక్ష్మీనరసింహారెడ్డి పేర్కొన్నారు. రైతాంగంపై పన్నులు, భూమి శిస్తులు పెంచినప్పుడు, వారి ప్రయోజనాలకోసం ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టటం సమంజసమని ఆయనచెప్పారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ రమణారెడ్డి మాట్లాడుతూ, ప్రణాళికాప్రయోజనాలు వెనకబడ్డ ప్రాంతాలకు గాని, వెనకబడ్డ వర్గాలకుగాని అందటం లేదని చెప్పారు.

శ్రీ పడాల శ్యామసుందరరావు

శ్రీ పడాల శ్యామసుందరరావు

(కమ్యూనిస్టు - ప్రజాతంత్ర) మాట్లాడుతూ అధిక పన్నుల ద్వారామాత్రమే అదనపు ఆదాయం రాబట్టాలనే ప్రభుత్వ ఆలోచనను విమర్శించారు. పరిపాలనా వ్యయాన్ని తగ్గించడం, రెవెన్యూబోర్డును రద్దుచేయడం తదితర చర్యల ద్వారా పొదుపు చేయవచ్చునని అన్నారు.

లోకసభ సేవకుడు స్కీము వలన పశ్చిమగోదావరిజిల్లా రైతులకు అదనపులాభం కల్గటం అటుంచి